## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers


JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:200 | శనివారం ఫిబ్రవరి 14, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !



తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. 2లో..




## శివరాత్రి 15 ఆదివారమే



### తేల్చి చెప్పిన పండితులు

పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. 2లో..

## గుంటూరు నుంచి విజయవాడకు

### 6 గంటలా ప్రజలు నరకం అనుభవించాలా: చంద్రబాబు

అమరావతి: రాజకీయాల ముసుగులో నేతలే నేరాలు చేస్తే ఎలా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్, వైకాపా నేతలను ఉద్దేశించి అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ నేత రోడ్డుపైకి వస్తున్నాడంటే ఏం జరుగుతుందోననే భయం ప్రజల్లో నెలకుంటోందన్నారు.“ఎక్కడికి వెళ్లినా దౌర్జన్యం, రోడ్డంతా బ్లాక్ చేయడం వంటివి చేస్తున్నారు. గుంటూరు నుంచి విజయవాడ వెళ్లాలంటే ఆరు గంటలాఆ సమయంలో ప్రజలు నరకం అనుభవించాలాజాతీయ రహదారులపై సమావేశాలు పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా పట్టించుకోవడం లేదు.



2లో..

## కేంద్రం నిధులతో కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తాం: బండి సంజయ్



2లో..

కరీంనగర్: అత్యధిక స్థానాల్లో గెలిపించి.. కరీంనగర్ ప్రజలు భాజపాపై గురుతర బాధ్యత పెట్టారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులు అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నారు.

## భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించాం: రామచందర్‌రావు

హైదరాబాద్: ఈ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. 2లో..



## పుర ఫలితాలు..

### గాంధీ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

- హైదరాబాద్ గాంధీభవన్.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కిక్కిరిసి పోయింది.



2లో..

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం



2లో..

- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

# ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ



- బకాయిలపై అధికార, విపక్షాల పరస్పర విమర్శలు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ విపక్ష నేత బొత్స
- బొత్స తీరును తప్పు పట్టిన మంత్రి లోకేశ్
- నిరసనగా వైసిపి సభ్యుల వాకౌట్

ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరగింది. బకాయిలు చెల్లిచడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్‌అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతున్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధ్యానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ ’రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. 2లో..

## భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి: భట్టి, పొంగులేటి



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించిన పట్టణ ప్రాంత ఓటర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించారన్నందుకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు, ఉన్నది లేనట్టు లేనిది లేనట్టు ప్రచారం చేశాయని విమర్శించారు.
అన్ని అంశాలు గమనించిన ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని వివరించారు. ఈ గెలుపుతో తమ ప్రభుత్వంపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 చోట్ల స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ పార్టీ ముందుందన్నారు. స్వతంత్ర అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడించారు. సంపూర్ణ సమాచారంతో 90 నుంచి 94 స్థానాలు గెలువబోతున్నామని, గత రెండు.. మూడు దశాబ్దాల్లో ఇంత భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి అని ఆనందం వ్యక్తం చేశారు. పేజి 2లో

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్....

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...

మెదక్ జిల్లా, ప్రతినిధి ,ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి13( జన సముద్రం న్యూస్ ):-





మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ నర్సాపూర్ రామాయంపేట తూప్రాన్ మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా జరిగాయన్నారు.మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

# కలప తరలిస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు.

మహేశ్వరం, ఫిబ్రవరి 13, జనసముద్రం న్యూస్:





సిరిగిరి పురం గ్రామం నుండి కలపతో వెళ్తున్న డీసీఎం వ్యాన్ ను ఫారెస్టు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గత మూడు రోజుల క్రితం మహేశ్వరం గేట్ సమీపం నుండి కలపలోడుతో తరలిస్తున్న డీసీఎం వ్యాను కలప వాహనాన్ని పక్కా సమాచారంతో గుర్తించి ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. కొన్ని చెట్లు పట్టా భూమి నుండి, మరికొన్ని స్మశాన వాటిక స్థలం నుండి కట్ చేసి తాజా మాజీ సర్పంచులు దయ్యాల కృష్ణవేణి శ్రీను, తడకల పోచయ్యలు తరలిస్తున్నారనే సమాచారంతో పట్టుకున్నారు. దాదాపు 5 క్వింటాళ్ల మేరకు కలప ఉంటుందని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్నందువల్ల కేసు నమోదు చేయలేదని ఆయన చెప్పారు . కేసు దర్యాప్తు చేసి పూర్తి వివరాలను సేకరించి మిగతా వివరాలను అందిస్తామని ఆయన వెల్లడించారు.

# సొంత నిధులతో బోర్ వెల్ ఏర్పాటు చేసుకున్న ఆరేపల్లి 3 వార్డు ప్రజలు,,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 13:



భీమారం మండలంలోని ఆరేపల్లి గ్రామంలోని మూడో వార్డు లోని బోర్ వెల్ పనిచేయకపోవడంతో మూడో వార్డు లోని ప్రజలు ప్రభుత్వ అధికారులకు తెలియజేయగా అధికారులు పట్టించుకోకపోవడం తో మూడో వార్డు లోని ప్రజలు సొంత డబ్బులతో బోర్ వెల్ ఏర్పాటు చేసుకున్నట్లు అరెపల్లి గ్రామపంచాయతీ 2వార్డు సభ్యులు తాని రేవంత్ తెలిపారు, రెండో వార్డు సభ్యులు తాని రేవంత్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియడంతో ఆరెపల్లి మాజీ గ్రామపంచాయతీ సర్పంచి అనపర్తి సునీత-రమేష్, ఏలాది సుజాత, దుర్గం హైమావతి సతీష్, సెగ్గం తిరుపతి మూడో వార్డు ప్రజలకు అండగా ఉండి బోర్వెల్ నిర్మాణంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిమ్మిడి సుధాకర్, ఆలం రామచందర్, మామిడి మహేష్, జిమ్మిడి చిన్న రాజం, జిమ్మిడి రాజలింగు, జిమ్మిడి రవి, అంగడి కత్తెరసాల, గంగిపల్లి సురేష్, జిమ్మిడి రవి, బానేష్ పాల్గొన్నారు

# కేంద్రం నిధులతో కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తాం: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. భాజపా విజయం కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ ప్రజలు తమపై ఉంచిన బాధ్యతను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో కేంద్రం నుంచి నిధులు తెచ్చి కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు.

"కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయి. ఓటుకు రూ.7వేల నుంచి రూ.10వేల వరకు పంపిణీ చేశారు. కాంగ్రెస్, ఎంఐఎం మతం పేరుతో అల్లర్లు సృష్టించాలని చూశాయి. భాజపా అభ్యర్థులను ప్రలోభాలకు గురి చేసేందుకు రూ.50లక్షల నుంచి రూ.కోటి వరకు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. జీహెచ్ఎంసీని ఒవైసీ కుటుంబం, రేవంత్‌రెడ్డి అన్నదమ్ముల ఆస్తుల మాదిరిగా పంచుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని మూడు కార్పొరేషన్లను కూడా భాజపా కైవసం చేసుకుంటుంది" అని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

మొదటిపేజీ తరువాయి

బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శు క్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల పక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్ధిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష-పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమా యించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఏక కాలంలో విమర్శలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది. ఇక తమదే అధికారం అంటూ హుంకరిస్తున్న బీజేపీ ఆశించిన స్థాయి ప్రజా మద్దతును కూడగట్టలేకపోయింది. మొత్తంగా కాంగ్రెస్ తనకు తిరుగులేదని నిరూపించింది.

# శివరాత్రి 15 ఆదివారమే

మొదటిపేజీ తరువాయి

కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.

# ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ

మొదటిపేజీ తరువాయి

వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ?'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం' అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం అని అన్నారు.

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు.

# గుంటూరు నుంచి విజయవాడకు

## 6 గంటలా ప్రజలు నరకం అనుభవించాలా: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం సున్నితమైన సమస్య. దీనిపై ఎక్కువ మాట్లాడకూడదనుకున్నా. కొంతమంది కావాలనే భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. వేంకటేశ్వరస్వామి విషయంలో తెలిసి కానీ.. తెలియక కానీ తప్పు చేయను. నిద్ర రానప్పుడు ఆయన్ను తలచుకుంటే వచ్చేస్తుంది. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను ప్రక్షాళన చేశాం.

హెరిటేజ్‌కు ఏం సంబంధం

తిరుమల లడ్డూ కల్తీకి.. హెరిటేజ్‌కు ఏం సంబంధంప్రభుత్వం నుంచి ఆ సంస్థ ఒక్క పైసా కూడా అడగలేదు. పత్రిక ఉంది కదా అని పెద్ద హెడ్‌లైన్లు పెడుతున్నారు. వాళ్ల ఉద్దేశం బ్రాండ్ దెబ్బతీయడమే. బ్రాండ్ డ్యామేజ్ చేస్తే హెరిటేజ్‌కు నష్టం వస్తుందనేది వాళ్ల భావన" అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించాం: రామచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి

"ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకోబోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం.మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం" అని రామచందర్‌రావు తెలిపారు.

# గాంధీ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘన విజయం దిశగా దూసుకెళ్తుండటంతో ఆ పార్టీ కార్యకర్తలు, నేతలు ఉత్సహంతో సంబరాలు చేసుకుంటున్నారు. హైదరాబాద్ గాంధీభవన్.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కిక్కిరిసి పోయింది. బాణసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలతో గాంధీ భవన్ మార్మోగింది.

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంపై పార్టీ శ్రేణులు ప్రశంసలు కురిపించారు. సీఎం, టీపీసీసీ అధ్యక్షుడి కృషి ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. జాతీయ నాయకత్వం అందించిన మార్గదర్శకత్వం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడిందని నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని నేతలు వ్యాఖ్యానించారు. మున్సిపల్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ విజయాలు భవిష్యత్ ఎన్నికలకు బలమైన పునాది వేశాయన్నారు. పార్టీ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, మెట్టు సాయికుమార్, రోహిన్ రెడ్డిలతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

# భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి: భట్టి, పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

ఐదు నగర పాలక సంస్థల్లో తాము గెలిచామన్న భట్టి, పొంగులేటి.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ప్రతి పక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు ప్రజా విజయం- పొన్నం ప్రభాకర్

**--ప్రజా ప్రభుత్వానికి ప్రజలిచ్చిన ఆశీర్వాదం**

జనసముద్రం న్యూస్ కోహెడ, ఫిబ్రవరి 13:(కోహెడ ప్రసాదరావు)



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసుకోవడం పట్ల రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం రాజకీయ పార్టీదే కాకుండా, ఇది ప్రజల విజయం, తెలంగాణ ప్రభుత్వ పథకాల విజయం అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజా పాలనకు అఖండ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించారని మంత్రి అన్నారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలు ఈ విజయానికి ప్రధాన కారణాలని వివరించారు.కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఫలితమే ఈ ఘన విజయం సాధ్యమైందని అన్నారు.పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వం అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే ధోరణి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వల్లే పట్టణ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు.పురప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, వచ్చే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం అందించే దిశగా కట్టుబడి పనిచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా దూసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా

**--16 కాంగ్రెస్, 4 టిఆర్ఎస్ కైవసం**

జనసముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 13: (కోహెడ ప్రసాదరావు)



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల అధికార కాంగ్రెస్ పార్టీ 16 వార్డుల్లో విజయ డంకా మ్రోగించగా నాలుగు స్థానాల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.

1 వ వార్డు చెన్నమనేని అనూష విద్యాసాగర్ (కాంగ్రెస్),
2 వ వార్డులో బూరుగు లత కిస్టస్వామి( కాంగ్రెస్ ),
3 వ వార్డులో కొండ రజిత సత్యనారాయణ (కాంగ్రెస్),
4 వార్డులో పిల్లి తిరుపతి(కాంగ్రెస్),
5 వ వార్డులో బొలిశెట్టి రాజు )(కాంగ్రెస్)
6 వ వార్డులో భూక్యా సంపత్ నాయక్ (కాంగ్రెస్) ,
7 వ వార్డులో చిత్తారి పద్మ రవీందర్ (కాంగ్రెస్),
8 వ వార్డు:కేశవేణి రజిత ( కాంగ్రెస్),9 వ వార్డుగడిపే సంపత్ ( బిఆర్ఎస్), 10 వ వార్డు సావుల మంజుల (కాంగ్రెస్)
11 వార్డు పూదరి వరప్రసాద్ ( కాంగ్రెస్),12 వ వార్డు
కేశవేణి రమేష్ (కాంగ్రెస్),
13 వ వార్డు బొల్లి శ్రీనివాస్ ( బిఆర్ఎస్),14 వ వార్డు
దండి లక్ష్మీ ( కాంగ్రెస్),
15 వ వార్డు:ఆకుల రజిత (కాంగ్రెస్),16 వ వార్డు వైద్యం కిరణ్ ( కాంగ్రెస్),
17 వ వార్డుగాదేపాక రవి (బిఆర్ఎస్)18 వ వార్డు వాల సుప్రజా (బిఆర్ఎస్),19 వ వార్డుబత్తుల స్వరూప (కాంగ్రెస్)
20 వ వార్డుగోపగాని శోభన్ (కాంగ్రెస్) లు గెలుపొందారు.

# చేవెళ్ల మున్సిపాలిటీపై 'హస్తం' కోట: స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ జయకేతనం

చేవెళ్ల మున్సిపాలిటీ : జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13 చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ



చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 18 వార్డులకు గాను 11 స్థానాలను కైవసం చేసుకుని మున్సిపాలిటీపై తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ 4 స్థానాలకే పరిమితం కాగా, బిజెపి 3 స్థానాల్లో విజయం సాధించింది.

పార్టీల వారీగా గెలిచిన సంఖ్య :
కాంగ్రెస్: 11
బిఆర్ఎస్: 04
బిజెపి: 03

వార్డుల వారీగా విజేతల వివరాలు వార్డు సంఖ్య విజేత పేరు పార్టీ

| వార్డు సంఖ్య / విజేత పేరు | పార్టీ |
|---|---|
| 1దూత మల్లేష్, | బిఆర్ఎస్ |
| 2చందు, | బిఆర్ఎస్ |
| 3కరికే మీనాక్షి, | బిజెపి |
| 4మాధవి యాదిరెడ్డి, | కాంగ్రెస్ |
| 5శ్రీనివాస్ రెడ్డి, | బిఆర్ఎస్ |
| 6సూచిత, | కాంగ్రెస్ |
| 7కుర్వ మంగమ్మ, | బిఆర్ఎస్ |
| 8గోపాల్ రెడ్డి, | కాంగ్రెస్ |
| 9తాళ్లపల్లి నర్సింలు, | కాంగ్రెస్ |
| 10పెద్దోళ్ల దయాకర్, | బిజెపి |
| 11పైండ్ల మధుసూదన్ రెడ్డి, | కాంగ్రెస్ |
| 12మనీషా అనంత్ రెడ్డి, | బిజెపి |
| 13కేసారం రాములు, | కాంగ్రెస్ |
| 14మద్దెల శ్రీనివాస్, | కాంగ్రెస్ |
| 15బండారి శైలజ ఆగిరెడ్డి, | కాంగ్రెస్ |
| 16దేవరా సమతా వెంకట్ రెడ్డి, | కాంగ్రెస్ |
| 17కృష్ణ నాయక్, | కాంగ్రెస్ |
| 18మంగళి కళ్యాణి యాదగిరి, | కాంగ్రెస్ |

కాంగ్రెస్ హవా: మొదటి నుంచీ హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన పట్టును నిరూపించుకుంది. వరుసగా 13 నుండి 18 వార్డుల వరకు క్లీన్ స్వీప్ చేయడం విశేషం.గట్టి పోటీ: బిఆర్ఎస్ అభ్యర్థులు 1, 2, 5, 7 వార్డులలో విజయం సాధించి గట్టి పోటీని ఇచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, మ్యాజిక్ ఫిగర్‌కు దూరంగా నిలిచిపోయారు.బిజెపి ఉనికి: 3, 10, 12 వార్డులలో గెలుపొందడం ద్వారా బిజెపి తన ఉనికిని చాటుకుంది.ఈ విజయంతో చేవెళ్ల మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమైంది. ఈ గెలుపును కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని ఘనంగా జరుపుకుంటున్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కృతజ్ఞతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 12 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామం నుంచి ఎల్కతుర్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జంక్షన్ వరకు 5 కిలోమీటర్ల పొడవున డబుల్ లేన్ బీటీ రహదారి నిర్మాణానికి రూ.13.00 కోట్ల పరిపాలనా అనుమతి లభించినట్లు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక కృషి, పట్టుదల ఫలితంగానే ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు జీఓ నెం.205ను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ శుక్రవారం జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ రహదారి నిర్మాణ పనులను కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారి అభివృద్ధి పూర్తయిన తర్వాత ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా వ్యాపార, విద్యా మరియు అత్యవసర సేవల రాకపోకలు సులభతరం అవుతాయని చెప్పారు.ప్రాంత అభివృద్ధి పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గొర్రె మహేందర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కీసరగుట్టకు మహాశివరాత్రి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్‌మేడ్చల్ మల్కాజిగిరి ఫిబ్రవరి 13 (జన సముద్రం న్యూస్)



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసింది. కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో ఈసీఐఎల్ బస్టాండ్ నుండి కీసరగుట్టకు ఫిబ్రవరి 14, 2026 (శనివారం) నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. మొత్తం 330 ప్రత్యేక బస్సులను వివిధ ప్రాంతాల నుంచి నడుపుతున్నట్లు వెల్లడించారు. ఈ బస్సులు నేరుగా ఆలయం సమీపం వరకు భక్తులను చేర్చనున్నాయి. ఈసీఐఎల్ బస్టాండ్ నుంచి ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రత్యేక మార్గాలు:
ఈసీఐఎల్ బస్టాండ్ -- కుషాయిగూడ -- నాగారం -- రాంపల్లి చౌరస్తా -- బండ్లగూడ -- కీసర -- కీసరగుట్ట
సికింద్రాబాద్ బ్లూ సి హోటల్ -- మెట్టుగూడ -- తార్నాక -- లాలాపేట్ -- హౌసింగ్ బోర్డ్ -- ఈసీఐఎల్ -- కీసరగుట్ట
వెంకటాపురం -- అమ్ముగూడ -- యాప్రాల్ -- బాలాజీ నగర్ -- దమ్మాయిగూడ -- నాగారం -- కీసరగుట్ట
ఉప్పల్ -- బోడుప్పల్ కమాన్ -- ఉప్పల్ డిపో -- ఘట్‌కేసర్ -- బోగారం -- కీసర -- కీసరగుట్ట
అఫ్జల్ గంజ్ -- కోటి -- నల్లకుంట -- శంకర్ మఠ్ -- తార్నాక -- కీసరగుట్ట
భక్తులు ఈ ప్రత్యేక సర్వీసులను వినియోగించుకొని సౌకర్యవంతంగా దర్శనం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# గోపాల్పూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు గోడకూలి సాంబరాజు అనే వ్యక్తి మృతి

**సాంబరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి గ్రామస్థులు**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 13(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని గోపాలపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంటి అడ్డుగోడ కూలి కూలీ కార్మికుడు మృతి చెందాడు.గ్రామానికి చెందిన పెండ్యాల సాంబరాజు (32) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో భార్య మౌనిక, చిన్న కుమార్తె యశస్వినితో కలిసి ఇంట్లోని అడ్డుగోడ పక్కన నిద్రపోయారు. రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో ఆకస్మికంగా మట్టిగోడ కూలి వారిపై పడింది.ఈ ఘటనలో మౌనిక తన కుమార్తెను రక్షించే ప్రయత్నంలో పాపను ప్రక్కకు నెట్టగా, మట్టిపెళ్లలు ఒక్కసారిగా సాంబరాజుపై పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే మౌనిక కేకలు వేయడంతో పొరుగువారు రాజు, రమేష్, తిరుపతి తదితరులు అక్కడికి చేరుకుని మట్టిని తొలగించారు. 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా వైద్యులు పరిశీలించి సాంబరాజు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ప్రమాదంలో మౌనిక, దంపతుల కుమార్తెకు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

# మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 13, 2026:





2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కొరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యం

**అభివృద్ధి దిశగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా**

**సర్పంచ్ నెల్లి రాజుసంగమేశ్వర్**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 13, ( జన సముద్రం న్యూస్) :-



ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యమని కొల్చారం మండలంలోని రాంపూర్ సర్పంచ్ నెళ్ళి రాజు సంగమేశ్వర్ అన్నారు. శుక్రవారం రాంపూర్ గ్రామంలో నాలుగో వార్డులో తాగునీరు సమస్య ఉండడంతో సర్పంచ్ తన ఇంటి వద్ద ఉన్న స్థలంలో బోరు వేసి ప్రజల దారిది తీర్చేందుకు బోరు మోటర్ ను వేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై తను అహర్నిశలుగ కృషి చేస్తానని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని పేర్కొన్నారు 10 రోజుల్లో గ్రామంలో పెద్దమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం పండగ ఉండడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య గంగరాజు మధు రవి ముదిరాజ్ మల్లేశం రాము తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ అష్టలక్ష్మి దేవాలయం లో మహిళలు తో కుంకుమార్చన

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13



మల్కాజిగిరి ఆర్కే హెచ్ కాలనీ శ్రీ అష్టలక్ష్మీ దేవాలయంలో ఈరోజు శుక్రవారం సందర్భంగా మహిళా భక్తుల చే సామూహిక కుంకుమ అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించరూ ఈ కార్యక్రమాన్ని జి ఆర్ టి జువెల్లర్స్ వారు ఘనంగా ఏర్పాటు చేశారు మాఘమాసం సందర్భంగా నిర్వహించిన ఈ కుంకుమ అర్చనకు అధిక సంఖ్యలో మహిళా భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు దేవాలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలు మంత్రోచ్చారణలతో మార్మోగుతూ అంగరంగ వైభవంగా కుంకుమ అర్చన జరిపించారు కార్యక్రమంలో సుజాత - జాయింట్ సెక్రటరీతో పాటు ఇతర ప్రముఖులు మరియు విశిష్ట అతిథులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చారు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహాశివరాత్రి ఆదివారం దివ్య భద్రాద్రిలో పుణ్య గోదావరిడ శివ కేశవులకు దివ్య హారతులు.

**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 13 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

దేవతలు తేజస్వరూపులు. వాళ్ళవి తేజోమయ దేహాలు. అందువల్ల వారికి హారతి రూపంలో తేజస్సుని సమర్పించడం ప్రీతికరం .అందువల్లనే ఉత్తరాది వాళ్లు ఎక్కువగా నివేదన పెట్టటం కంటే హారతి ఈయటానికే ప్రాధాన్యం ఇస్తారు.

ఎవరు వెళ్లినా దేవుళ్లకు హారతి ఇస్తారు .భక్తులు కూడా హారతి టైంకి దేవాలయానికి వెళ్ళాలి అని అనుకుంటారు. హారతిని దర్శించి సంతృప్తులు అవుతారు. ఆ విధంగా సకల దేవతలకు హారతి ద్వారా పూర్ణ సేవనందించినట్లు, గంగానది గంగామాత దేవత కాబట్టి ఆమెకు గంగాహారతి ఇచ్చే సంప్రదాయం కాశీ క్షేత్రంలో విశేషంగా గంగా నదికి హారతి రూపంలో సేవలు అందిస్తోంది. అదే పద్ధతిలో గోదావరీమాత కూడా దేవతా స్వరూపిణి కాబట్టి ఆమెకు కూడా హారతి రూపంలో విశిష్ట సేవను అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవతో ప్రతి ఆది వారం గోదావరి హారతి నిర్వహించాలని సంకల్పించడం అత్యంత ప్రశంసనీయమైనదిగా భక్తులు పేర్కొంటున్నారు.

దక్షిణాయోధ్య భద్రాద్రి యందు ధర్మ స్వరూపుడైన శ్రీరామచంద్రుని సేవించుకున్న ఆభద్రాద్రి యందలి పుణ్య గోదావరికి హారతి ఇవ్వటం ఎంతో విశేషం .





దానిని దర్శించిన వారి పుణ్య భాగ్యం అనంతం. అటువంటి మహత్తర హారతి శివరాత్రి తో కలిసి రావటం మరీ విశేషం. దానిని దర్శించిన వారి అదృష్టం వర్ణింప లేనిది. శివరాత్రి నిత్య శివరాత్రి, పక్షశివరాత్రి ,మాస శివరాత్రి, మహాశివరాత్రి అని నాలుగు విధాలుగా ఉంటుంది .అందులో జన్మకో శివరాత్రి అనిపించుకునే మహాశివరాత్రినాటి మహాదేవుని సేవ చాలా గొప్పది. పరమశివుని అనుగ్రహాన్ని పొందటానికి ఇంతకు మించిన అవకాశం లేదు. గౌతమ మహాముని తపశ్శక్తి వల్ల పరమశివుని జటాజూటమునుండి వెలువడినదే గౌతమి అంటే గోదావరి. తనను లోకమునకు అనుగ్రహించిన పరమశివుని మహాపర్వం మహాశివరాత్రి నాడు శివ పూజతో బాటు తనకు హారతి ఇస్తే గోదావరి మాత పరమానంద భరితురాలవుతుంది అలా పరమశివుని యొక్క ,గోదావరీ మాత యొక్క, సీతారాముల యొక్క అనుగ్రహ భాగ్యాన్ని అందరూ పొందటం కోసం సమర్పించే మహాశివరాత్రి నాటి గోదావరి హారతిని దర్శిద్దాం తరిద్దాం.

శివ జటాజూటము నుండి పుట్టిన గంగా శక్తియే గోదావరి కావున ఈ హారతి ఇచ్చే భద్రాచలంలోని పుణ్య గోదావరినది పూర్వ భాగాన శ్రీ సీతారామచంద్ర స్వామి వారు ఒక ప్రక్క మోతి గడ్డ లో వీరభద్ర స్వామి మరొక ప్రక్క కేదారేశ్వర స్వామి వేంచేసి ఉండడం తమ మహాభాగ్యంగా భక్తులు భావిస్తున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారి ప్రేరణతో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ ఆధ్వర్యంలో దివ్య క్షేత్రం భద్రాద్రిలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమంలో ఈ ఆదివారం మహాశివరాత్రి కలసి రావడం ఎంతో విశేషమైనది. ఈ మహత్కార్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్రస్వామి వారి అనుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందాలని పురోహితులు తెలిపారు.

# కరకగూడెం వారపు సంతకు ఘనారంభం -- గ్రామ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు.

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కరకగూడెం మండలం కేంద్రంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన వారపు సంతను ఘనంగా ప్రారంభించారు. కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మొండిచింత వద్ద ఏర్పాటు చేసిన ఈ సంత స్థానిక ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు మరింత సౌకర్యాన్ని కల్పించే లక్ష్యంతో ప్రారంభించబడింది.

స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలేబోయిన సుజాత ప్రధాన పాత్ర పోషించారు. ఆమెతో పాటు ఎంపీఓ మారుతి ,



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ , ఉప సర్పంచ్ బుడగం రాము ,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ కలిసి రిబ్బన్ కట్ చేసి సంతను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వారపు సంత ద్వారా గ్రామీణ రైతులు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశం పొందుతారని, మధ్యవర్తుల సమస్యలు తగ్గి రైతులకు న్యాయమైన ధర లభిస్తుందని తెలిపారు. అలాగే చిన్నచిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు రోజువారీ అవసరమైన సరుకులను ఒకేచోట సులభంగా పొందగలరని, రవాణా ఖర్చులు మరియు సమయ వ్యయం తగ్గుతుందని వెల్లడించారు. ప్రజలందరూ ఈ వారపు సంతను సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కృతజ్ఞతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 13 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామం నుంచి ఎల్కతుర్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జంక్షన్ వరకు 5 కిలోమీటర్ల పొడవున డబుల్ లేన్ బీటీ రహదారి నిర్మాణానికి రూ.13.00 కోట్ల పరిపాలనా అనుమతి లభించినట్లు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక కృషి, పట్టుదల ఫలితంగానే ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు జీఓ నెం.205ను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ శుక్రవారం



జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ రహదారి నిర్మాణ పనులను కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారి అభివృద్ధి పూర్తయిన తర్వాత ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా వ్యాపార, విద్యా మరియు అత్యవసర సేవల రాకపోకలు సులభతరం అవుతాయని చెప్పారు. ప్రాంత అభివృద్ధి పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గొర్రె మహేందర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# చైన్ స్నాచింగ్ ఘటనలో వేగంగా స్పందించిన టేక్మాల్ పోలీసులు....

**- స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు....**

**- టేక్మాల్ ఎస్సై అరవింద్....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 13( జన సముద్రం న్యూస్):-**

మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు టేక్మాల్ ఎస్ఐ అరవింద్ వెల్లడించారు. వివరాల ప్రకారం తంప్లూర్ గ్రామానికి చెందిన శ్యామల అనే మహిళ పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా, గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలో ఉన్న




మూడు తులాల బంగారు గొలుసును అపహరించి అక్కడి నుండి పరారయ్యారు. బాధితురాలు వెంటనే టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణ ఆధారంగా నిందితులైన పాపయ్య, పోచయ్య గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దొంగిలించిన మూడు తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చైన్ స్నాచింగ్ ఘటనలు అధికమవుతున్నాయని ఎస్ఐ అరవింద్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని

# ప్రజల దాహార్తి తీర్చడమే ప్రధాన లక్ష్యం...

**- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా....**

**- రాంపూర్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్....**

**కొల్చారం, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి13( జన సముద్రం న్యూస్ ):-**



అభివృద్ధి దిశగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని రాంపూర్

సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ అన్నారు. ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యమని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కొల్చారం మండల పరిధిలో రాంపూర్ గ్రామంలో నాలుగో వార్డులో తాగునీరు సమస్య ఉండడంతో సర్పంచ్ తన ఇంటి వద్ద ఉన్న స్థలంలో బోరు వేసి ప్రజల దాహార్తి తీర్చేందుకు బోరు మోటర్ ను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై తను అహర్నిశలుగ కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని పేర్కొన్నారు. 10 రోజుల్లో గ్రామంలో పెద్దమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం పండగ ఉండడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య, గంగరాజు , మధు, మల్లేశం, రాము తో పాటు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపల్ పోరు: హోరాహోరీగా సాగిన పోరులో 'కాంగ్రెస్' జోరు.. సత్తా చాటిన స్వతంత్రులు!






**మొయినాబాద్: జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13 చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

మొయినాబాద్: ఉత్కంఠభరితంగా సాగిన మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిల మధ్య త్రిముఖ పోటీ నెలకొన్నప్పటికీ, కొన్ని వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు అనూహ్య విజయం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. మొత్తం 26 వార్డులలో పార్టీల బలాబలాలు ఇలా ఉన్నాయి.

మొయినాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను దక్కించుకోగా, బిఆర్ఎస్ మరియు బిజెపిలు గట్టి పోటీని ఇచ్చాయి.

వార్డు సంఖ్య విజేత పేరు పార్టీ

1చదువు శ్రీలత, బిఆర్ఎస్
2బేగం బి, కాంగ్రెస్
3కవిత ఐలేష్, స్వతంత్ర
4షాబాద్ కిషన్, బిజెపి
5సనివల్లి అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్
6ముంజగల మాణిక్యం, బిఆర్ఎస్
7సాకలి యాదగిరి , కాంగ్రెస్
8మంచి శంకరయ్య, బిఆర్ఎస్
9ముదిగొండ ప్రభాకర్ యాదవ్ ,బిజెపి
10పల్లగొల్ల విజయలక్ష్మి, కాంగ్రెస్
11ఎం. మహేష్, స్వతంత్ర
12ఆవురం విక్రమ్ రెడ్డి,కాంగ్రెస్
13గడ్డం లక్ష్మీ వెంకట్ రెడ్డి, స్వతంత్ర
14కర్రోళ్ల శ్రీధర్ ,బిఆర్ఎస్
15 అప్పల సంధ్య, బిఆర్ఎస్
16 గీతా వనజాక్షి, కాంగ్రెస్
17 పార్టీ పావని జగన్మోహన్ రెడ్డి, బిఆర్ఎస్
18 అరుణ రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్
19 కళ్లెంల జగపతి, బిజెపి
20 గునుగుర్తి శిరీష ,బిఆర్ఎస్
21 జి. అనసూయ, స్వతంత్ర
22 గరుగు రాజు, స్వతంత్ర
23 ప్రియాంక రమేష్ నాయక్, కాంగ్రెస్
24 వాజిద్, కాంగ్రెస్
25 సోనియా దర్శన్, కాంగ్రెస్
26 పడమటి మమతా మోహన్ రెడ్డి, బిజెపి

కాంగ్రెస్ హవా: మొత్తం 10 వార్డులలో జయకేతనం ఎగురవేసి కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా నిలిచింది.

బిఆర్ఎస్ పోరాటం: 7 వార్డులను కైవసం చేసుకుని రెండో స్థానంలో నిలిచింది.

కీలకంగా స్వతంత్రులు: ఏకంగా 5 వార్డులలో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించడం గమనార్హం. మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడంలో వీరి మద్దతు ఇప్పుడు కీలకం కానుంది.

బిజెపి ఉనికి: 4 వార్డులను గెలుచుకుని బిజెపి తన బలాన్ని నిరూపించుకుంది.

విజయం సాధించిన అభ్యర్థులకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# చొప్పదండి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

**ఫలించిన కాంగ్రెస్ పథకాలు**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మున్సిపల్ ఎలక్షన్స్ లో భాగంగా చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో 14కౌన్సిలర్ స్థానాలకు గాను 10స్థానాలను కాంగ్రెస్ కేవలం చేసుకోవడంతో చొప్పదండి మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జరిగింది. బిజెపి మూడు(3)బిఆర్ఎస్ ఒకటి(1) స్థానాలను కైవసం చేసుకున్నాయి. చెప్పాలంటే మున్సిపాలిటీ కైవసంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోని అంతటి ఘనవిజయాన్ని సొంతం చేసుకోవడం జరిగింది. అలాగే చొప్పదండి మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కృషి అభినందియమని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఇంతటి విజయాన్ని అందించిన చొప్పదండి పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తమ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.

చొప్పదండి మునిసిపల్ ఎన్నికలలో 14వార్డులలో గెలిచిన అభ్యర్థులు:

వెలువడిన ఫలితాలలో పార్టీల వారిగా

కాంగ్రెస్-10, బీజేపీ-3, బీఆర్ఎస్-1, వడ్లూరి సరిత(కాంగ్రెస్), కొట్టే సునీత(కాంగ్రెస్), చిల్ల



అర్చన(బీజేపీ), కనమల రాజశేఖర్(కాంగ్రెస్), వడ్లూరి అనుషా(కాంగ్రెస్), ఒలగొత్తుల సురేష్(కాంగ్రెస్), కొత్త సుమలత(బీఆర్ఎస్), రాజన్నల రాజు (బీజేపీ), గుర్రం రాజేందర్ రెడ్డి(కాంగ్రెస్),

గుర్రం సుజిత్ రెడ్డి(కాంగ్రెస్), పిట్టల వెంకటేష్(కాంగ్రెస్), ముద్దం రాజేశ్వరి (కాంగ్రెస్), జిట్ట మంగ(బీజేపీ),

పెరుమండ్ల మానస(కాంగ్రెస్).. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలి....





**- భక్తులకు అసౌకర్యకం కలుగకుండా చర్యకు చేపట్టాలి....**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం కొల్చారం ఫిబ్రవరి13(జన సముద్రం న్యూస్):-**

మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల జాతరకు వచ్చేభక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అసౌకర్య కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ట్రాఫిక్, త్రాగునీరు, పార్కింగ్ పార్కింగ్, సంస్కృతిక కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు , ఇతర పెండింగ్లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు మాత్రమే ధ్రువపత్రాల జారీ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 13, 2026:**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జరుగుతున్న కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం పోటీలో ఉండి గెలుపొందిన అభ్యర్థులకు జారీ చేసే ద్రవపత్రాలను సదరు అభ్యర్థులకు మాత్రమే జారీ చేయడం జరుగుతుందని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.గంగాధర్, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, బెల్లంపల్లి, క్యాతనపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలకు ఎన్నికలలో భాగంగా జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అనంతరం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం గెలుపొందిన అభ్యర్థులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# నుమాయిష్ వాణిజ్య, సాంస్కృతిక వికాసానికి రోల్ మోడల్

- నుమాయిష్ ను జిల్లాలకు విస్తరించాలి
- నిమాయిష్ బహుమతుల ప్రదానోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

దేశ వ్యాప్తంగా ఖ్యాతి గడించిన నాంపల్లి నుమాయిష్ కేవలం ఒక వ్యాపార ప్రదర్శన మాత్రమే కాదని, అది మన రాష్ట్ర వాణిజ్య, సాంస్కృతిక వికాసానికి రోల్ మోడల్గా నిలుస్తుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, ఈ ప్రదర్శనకు ఇప్పటి వరకు 20 లక్షలకు పైగా సందర్శకులు వచ్చారని, ఇది హైదరాబాద్పై ప్రజలకు ఉన్న మక్కువను, నుమాయిష్పై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల చిన్న, మధ్య తరగతికి చెందిన వ్యాపారులు ఉత్పత్తి చేసిన వస్తువులను విక్రయించుకునేందుకు మన నుమాయిష్ వేదిక కావడం సంతోషకరంగా ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు జిల్లాలకు ఎగ్జిబిషన్ ను






విస్తరించాలని సూచించారు. 1938లో స్థాపించిన ఈ నుమాయిష్ అనాడు 100 స్టాళ్లతో మొదలై, నేడు 1050 స్టాళ్లకు చేరడం మన పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని తెలిపారు. వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదగడంలో నుమాయిష్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. చార్మినార్, గోల్కొండ, బిర్యానీ తరహాలోనే 'నుమాయిష్' హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్లో అంతర్భాగమైంది. ఇది భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పే వేదిక. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న ఉత్పత్తులు ఇక్కడ కొలువుదీరడం వల్ల ఇది ఒక 'మినీ ఇండియా'ను తలపిస్తోంది. మన గంగా-జమునా తెహజీబ్కు ఇది నిలువుటద్దం అని ఆయన అన్నారు.వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయాన్ని తిరిగి సమాజానికి అందించడం గొప్ప విషయం. ముఖ్యంగా 19 విద్యా సంస్థలను నడుపుతూ, 30 వేల మంది విద్యార్థులకు, అందులోనూ మహిళా విద్యకు పెద్దపీట వేయడం ఎగ్జిబిషన్ సొసైటీ చేస్తున్న అద్భుతమైన కృషికి నిదర్శనమని వెల్లడించారు. నుమాయిష్ ద్వారా వచ్చిన ప్రతి రూపాయిని నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు వినియోగించడం అభినందనీయమని అన్నారు. నుమాయిష్లో సందర్శకులకు ఉత్తమ సేవలను అందించిన స్టాల్ నిర్వాహకులు, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులకు బహుమతులను ప్రధానం చేశారు. 86వ నుమాయిష్ మరింత విజయవంతంగా, అద్భుతంగా జరగాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సుఖేష్ రెడ్డి, సెక్రటరీ బీఎన్. రాజేశ్వర్, ట్రెజరర్ ఎన్. సంజీవ్ కుమార్, జాయింట్ సెక్రటరీ టి. చంద్రశేఖర్, ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ అడ్వైజర్ పి. హరినాథ్ రెడ్డి, కన్వీనర్ బి.అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పిచ్చారు

- ప్రజా తీర్పు.. మా ప్రభుత్వ పాలనకు నిదర్శనం!
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం: మంత్రి జూపల్లి కృష్ణారావు

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, ఈ ఫలితాలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొల్లాపూర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏ ఎన్నికలైనా విజయం కాంగ్రెస్దేనని మరోసారి రుజువైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు మాకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలను గెలుచుకోవడం ప్రజలు ప్రభుత్వ పాలన పట్ల ఎంత సంతృప్తిగా ఉన్నారో చెబుతోందన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని మంత్రి పేర్కొన్నారు. ఇక్కడ మొత్తం 19 స్థానాలకు గాను 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని చెప్పారు. ఇది పార్టీ శ్రేణుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని కొనియాడారు. ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన విమర్శలను ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వారి తీర్పుతో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పారని జూపల్లి వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఫలితాల ఊపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, అక్కడ కూడా ప్రజలు ఇదే తరహా తీర్పును ఇవ్వబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు.

# గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రెండవ రోజు టాస్క్ శిక్షణ తరగతులు

టాస్క్ రెండవ రోజు శిక్షణలో భాగంగా సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ భవాని జాబ్ ఆపర్చునిటీ గురించి ప్రొఫెషనల్ ఎథిక్స్ ఇంటర్వ్యూ ప్రిపరేషన్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.దీనిలో భాగంగా ఉద్యోగ అవకాశాలు ఎక్కడ ఉన్నాయి జాబ్ పోర్టల్ ద్వారా సోషల్ మీడియా కొన్ని వెబ్సైట్ల ద్వారా తెలుసుకొని అప్లై చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రొఫెషనల్ ఎథిక్స్ లో భాగంగా బిహేవియర్, బాడీ లాంగ్వేజ్, మర్యాదగా మాట్లాడే విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూ స్కిల్స్



లో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్,ఇంటర్వ్యూ ఫేస్ చేసే నైపుణ్యాలు, రెజ్యూమ్ తయారు చేయడం, ఈమెయిల్ చేసే విధానం మరియు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సాధించడానికి అవసరమయ్యే నైపుణ్యాలు బోధించడం జరిగింది. ఈ రోజులో భాగంగా కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ గారు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మూడు రోజుల టాస్క్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే .రవీందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పిచ్చారు

- ప్రజా తీర్పు.. మా ప్రభుత్వ పాలనకు నిదర్శనం!
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం: మంత్రి జూపల్లి కృష్ణారావు

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, ఈ ఫలితాలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొల్లాపూర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏ ఎన్నికలైనా విజయం కాంగ్రెస్దేనని మరోసారి రుజువైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు మాకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలను గెలుచుకోవడం ప్రజలు ప్రభుత్వ పాలన పట్ల ఎంత సంతృప్తిగా ఉన్నారో చెబుతోందన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని మంత్రి పేర్కొన్నారు. ఇక్కడ మొత్తం 19 స్థానాలకు గాను 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని చెప్పారు. ఇది పార్టీ శ్రేణుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని కొనియాడారు. ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన విమర్శలను ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వారి తీర్పుతో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పారని జూపల్లి వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఫలితాల ఊపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, అక్కడ కూడా ప్రజలు ఇదే తరహా తీర్పును ఇవ్వబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు.

# 92 మద్యం బాటిళ్ల పట్టివేత..

- మూడు కార్లు.. 15 మందిపై కేసు నమోదు

ఎయిర్ పోర్ట్ నుంచి గోవా మద్యం వస్తుందనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి పహాడ్ షరీఫ్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో 92 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.
నాలుగు బ్యాచ్లుగా తనిఖీలు చేపట్టారు. మొదటి కేసులో 23 మద్యం బాటిళ్లను, ఒక కారును స్వాధీనం చేసుకొని, నలుగురు పై కేసు నమోదు చేశారు.రెండో కేసులో 34 మద్యం బాటిళ్లను, కారు స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేశారు.మూడో కేసులో 21 మద్యం బాటిళ్లను, కారును స్వాధీనం చేసుకొని ఆరుగురిపై కేసు నమోదు చేశామని అంజిరెడ్డి తెలిపారు. నాలుగో



కేసులో 14 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం బాటిళ్లను 92 మద్యం బాటిళ్లను, మూడు కార్లను, 15 మందిని మీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఆయన తెలిపారు.శంషాబాద్ నుంచి ఎన్డీపీఎల్ మద్యం తీసుక కఠిన చర్యలు.. కృష్ణ ప్రియ.. ఎక్సైజ్ సూపరిండెంట్,శంషాబాద్, రంగారెడ్డి
శంషాబాద్ ఎయిర్పోర్టుకు విమానాల్లో గోవా, హర్యానా, ఢిల్లీతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ఎన్డీపీఎల్ (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్)ను తెలంగాణకు తీసుక రావడం నేరం. చాల మంది గోవా నుంచి విమానాల్లో తక్కువ ధరలకు మద్యాన్ని తీసుక వచ్చి ఎక్కువ ధరలకు అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. గోవా, ఢిల్లీ, రాజస్థాన్ మద్యాన్ని తీసుక వచ్చి కార్లలో తరలిస్తున్నారు. ఇక నుంచి ఎవరైనా గోవా ఇతర ప్రాంతాల నుంచి ఎన్డీపీఎల్ మద్యం తీసుక వస్తే కార్లతోపాటు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తాం..

# ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులు, ప్రభుత్వ అధికారుల పై దౌర్జన్యాలు చేస్తే, దురుసుగా ప్రవర్తిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు: డిజిపి బి. శివధర్ రెడ్డి.

ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమై ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బందిపై ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనల మేరకు ఎన్నికలను నిర్వహించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బందిని దుర్భాషలాడటం, వారి మీద దాడులకు దిగడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని డిజిపి హెచ్చరించారు. ప్రజాప్రతినిధులైనా, అభ్యర్థులైనా, రాజకీయ పార్టీల కార్యకర్తలైనా చట్టానికి ఎవరూ అతీతులు కారని, విధి నిర్వహణలో ఉన్న అధికారులను అడ్డుకుంటే చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చి చెప్పారు. ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, ఎంతటి ప్రభావశీల వ్యక్తులైనా సరే... ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులపై చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని డిజిపి ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులపై ఏవైనా ఫిర్యాదు చేయదలుచుకుంటే రాష్ట్ర ఎన్నికల సంఘానికి గాని, పై అధికారులకు గానీ ఫిర్యాదు చేయవచ్చు కానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని చెప్పారు.ఇప్పటికే పోలీసుల మీద, ప్రభుత్వ ఉద్యోగుల మీద చేసిన దౌర్జన్యాల గురించి రిజిస్టర్ అయిన కేసుల విచారణ సత్వరమే పూర్తి చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ లకు, సిపిలకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.వోట్ల లెక్కింపు సందర్భంగా రాజకీయ నాయకులు, రాజకీయ శ్రేణులు ఎన్నికల సిబ్బందికి సహకరిస్తూ నిబంధనల మేరకు వ్యవహరించాలని డిజిపి బి. శివధర్ రెడ్డి స్పష్టం చేశారు.

# 85వ ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎక్సిబిషన్ లో జైలు శాఖ స్టాల్కు బెస్ట్ స్టాల్ అవార్డు







హైదరాబాదు నంపల్లి ఎక్సిబిషన్ గ్రౌండ్స్లో జరిగిన 85వ All India Industrial Exhibition (నమైష్)లో జైలు శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ను స్టేట్ గవర్నమెంట్ స్టాల్స్ విభాగంలో బెస్ట్ స్టాల్ అవార్డుతో సత్కరించారు. ఇది జైలు శాఖకు ఐదవసారి లభించిన అవార్డు.
అవార్డు ను డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఒ కరెక్షనల్ సర్వీసెస్, తెలంగాణ, ముఖ్య అతిథి, జుపల్లి కృష్ణ రావు, ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్, టూరిజం ఒ కల్చర్ మంత్రి, తెలంగాణ ప్రభుత్వ అధ్యక్షతన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్. సుకేష్ రెడ్డి, ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్; బి. ఎన్. రాజేశ్వర్, సెక్రటరీ; మరియు శ్రీ ఎన్. సంజీవ్ కుమార్, ట్రెజరర్, కూడా పాల్గొన్నారు.
జైలు మోడల్ లా నిర్మించబడిన స్టాల్ దృశ్యానికి ప్రత్యేక ఆకర్షణను ఇచ్చి, సందర్శకులని ఆకట్టుకుంది. జైలులో శిక్షణ పొందిన ఖైదీలు రూపొందించిన అందమైన చార్మినార్ మోడల్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మొదటిసారిగా ఖైదీలచే స్వచ్ఛమైన తేనెను ఉత్పత్తి, ప్యాక్ చేసి ప్రదర్శించారు. మహిళలకు సంబంధించిన వివిధ ఉత్పత్తులు ఎక్కువ విక్రయాలు సాధించాయి. అంతేకాక, ఝొర్వ్-శీ-ఔముశ్రీష్ట్ర ఉత్పత్తులు కూడా ప్రదర్శించబడి, ప్రజల నుంచి మంచి అభినందన పొందాయి. మొత్తం రూ. 67,31,342 విలువలో స్టాల్లో విక్రయాలు నమోదయ్యాయి, ఖైదీలు తయారు చేసిన వస్తువులపై ప్రజల్లో మంచి డిమాండ్ ఉంది అని స్పష్టం అవుతోంది.
డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపీఎస్, స్టాల్ ను అనేక సార్లు సందర్శించి, ఎగ్జిబిషన్ సొసైటీ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, స్టాల్ ప్రదర్శనను మరింత ఆకర్షణీయంగా మార్చారు, తద్వారా విక్రయాలు పెరిగాయి.
ఈ కార్యక్రమంలో శ్రీ ఎన్. మురళి బాబు, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, మరియు డాక్టర్ డి. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, హైదరాబాద్ రేంజ్, పాల్గొన్నారు.

# తెలంగాణ 'పుర' ఫలితాలు.. కాంగ్రెస్దే పైచేయి

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఫలితాలు ఒక్కొక్కటిగా వెల్లడవుతున్నాయి. ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) పార్టీ విజయం సాధించింది.
ఏ పార్టీకి.. ఏ మున్సిపాలిటీ..కాంగ్రెస్: నేరేడు చర్ల, హుజూర్నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, చిట్యాల, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, చెన్నూరు, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, రామాయంపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, కల్వకుర్తి, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్ఘన్పూర్, మధిర, అశ్వారావుపేట, ఇల్లెందు, ములుగు, యాదిగిరి గుట్ట, ఆలేరు



# జడల్ రాక ఆగస్టులో

కథానాయకుడు నాని 'ది ప్యారడైజ్' సినిమా వాయిదా పడింది. మార్చి 26న విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని.. ఆగస్టు 21న థియేటర్లలోకి తీసుకు రానున్నట్లు గురువారం అధికారికంగా ప్రకటించారు. 'దసరా' విజయం తర్వాత నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయిక నుంచి వస్తున్న కొత్త సినిమా ఇది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా హైదరాబాద్‌లో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. నాని ఇందులో జడల్ అనే రా రస్టిక్ పాత్రలో మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో అలరించనున్నారు. ఇది ఎనిమిది భాషల్లో పాన్ వరల్డ్ స్థాయిలో తెరపైకి రానున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్, ఛాయాగ్రహణం: సీహెచ్ సాయి.



# ఎవర్నీ నిరుత్సాహపరచదు

"రెండు గంటల పాటు హాయిగా నవ్వించే సినిమా 'ఫంకీ'" అన్నారు హీరో విష్వక్ సేన్. ఆయన.. కయాదు లోహర్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని అనుదీప్ కేవీ తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రం ఈరోజు థియేటర్లలోకి రానున్న నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విష్వక్ సేన్ మాట్లాడుతూ.. "స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి చూసి ఎంజాయ్ చేసే చిత్రమిది. రెండు గంటలు ఎలా గడిచిపోయాయో తెలియనంతగా మీకిది వినోదాన్ని పంచుతుంది" అన్నారు. "ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. భీమ్స్ అద్భుతమైన సంగీతమందించారు" అన్నారు దర్శకుడు అనుదీప్. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. "సినీ నేపథ్యంలో జరిగే కథ ఇది. దర్శకుడికి, నిర్మాత కూతురికి మధ్య జరిగే సరదా కథగా ఉంటుంది. అసలెవర్నీ నిరుత్సాహపరచదు" అన్నారు. ఓ ఇంటర్వ్యూలో తన గురించి నటుడు, దర్శకుడు అర్జున్ చెప్పిన మాటలు విన్నాక మంచిగా అనిపించిందని, ఆయన తెరకెక్కించిన 'సీతాపయనం'తో పాటు ఇతర చిత్రాలన్నీ ప్రేక్షకుల ఆదరణని సొంతం చేసుకోవాలన్నారు విష్వక్‌సేన్.

# ఆ సినిమా కోసం నన్ను సంప్రదించలేదు

## - క్లారిటీ ఇచ్చిన హృతిక్



ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'డాన్ 3'. ఈ సినిమాను ప్రకటించినప్పుడు ఇందులో హీరోగా రణ్‌వీర్ సింగ్ నటిస్తున్నట్లు అధికారికంగా తెలిపారు. అయితే, ఈ ప్రాజెక్ట్ నుంచి రణ్‌వీర్ వైదొలగి.. ఆయన స్థానంలో హృతిక్ రోషన్ నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా వీటిపై హృతిక్ ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు."ఇలాంటి రూమర్స్ ఎవరో ఒకరు సరదాగా సృష్టిస్తారు. నన్ను అసలు ఆ టీమ్ సంప్రదించలేదు. అధికారిక ప్రకటన వచ్చే వరకూ సినిమాలకు సంబంధించిన విషయాలను షేర్ చేయకండి. మీడియాకు కూడా ఇది నా విజ్ఞప్తి" అని హృతిక్ పేర్కొన్నారు. దీంతో ఈ వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది. బాలీవుడ్ అగ్ర హీరోలు అమితాబ్ బచ్చన్, షారుక్‌ఖాన్‌లకు 'డాన్' సిరీస్ సినిమాలు అద్భుతమైన విజయాన్ని అందించాయి. వాళ్లని స్టార్ హీరోలుగా ఓ మెట్టు ఎక్కించాయి. దీంతో దీని సీక్వెల్‌పై ఆసక్తి నెలకొంది. ఇక 'డాన్ 3'లో రణ్‌వీర్ సింగ్‌కు జోడిగా కియారా అద్వాణీ నటిస్తున్నారు.

# ఆ విషయంలో ఓ పోరాటమే చేశా!



"ముద్దు సన్నివేశాల విషయంలో ముందు నేనూ సందేహించా. కానీ మా చిత్రబృందం ఆ సన్నివేశాల్ని ఎంతో కవితాత్మకంగా, నిజాయతీగా తెరకెక్కిస్తుందనే విషయం నాకు ముందే అర్థమైంది. దాంతో ధైర్యంగా నటించేందుకు అంగీకారం తెలిపా" అన్నారు మానస వారణాసి. అచ్చమైన ఈ తెలుగమ్మాయి మిస్ ఇండియాగా అందాల కిరీటాన్ని సొంతం చేసుకుని, ఆ తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. 'దేవకీ నందన వాసుదేవ' సినిమాతో పరిచయమైన ఆమె... ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంలో నటించింది. సంతోశ్ శోభన్ కథానాయకుడిగా యు.వి కాన్సెప్ట్స్ పతాకంపై రూపొందిన చిత్రమిది. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా కథానాయిక మానస వారణాసి గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించింది. "తొలి సినిమా తర్వాత మనసుకు నచ్చిన కథ చేయాలని ఎదురు చూస్తూ వచ్చా. ఓ చిన్న విరామం తర్వాత ఈ సినిమా ప్రయాణం మొదలైంది. ఇందులో మిత్ర అనే యువతిగా నేను కనిపిస్తా. తను సరదా అమ్మాయి, అనుకున్నది ఏదైనా సరే వెంటనే చేసేస్తుంది. కొత్తగా ఆలోచిస్తుంది. నేటి యువతరం చాలా తెలివిగా ఆలోచిస్తున్నారు. ఏది సరైందో, ఏది కాదో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. వాళ్ల జీవితాలకు అద్దం పట్టేలా ఉంటుంది. యువతరంతోపాటు, కుటుంబ ప్రేక్షకులకూ నచ్చేలా ఉంటుందీ చిత్రం".

"ఇదొక విభిన్నమైన ప్రేమకథ, ఇందులో రెండు ముద్దు సన్నివేశాలు ఉంటాయని దర్శకనిర్మాతలు ముందే స్పష్టంగా చెప్పారు. కథ విన్నాక అందులో వాస్తవికత, చిత్రబృందంలో నిజాయతీ నాకు బాగా నచ్చింది. సెట్‌లో సౌకర్యవంతమైన వాతావరణాన్ని సృష్టించి ఆ సన్నివేశాల్ని కవితాత్మకంగా తెరకెక్కించారు. ఎక్కడా అసౌకర్యంగా అనిపించలేదు. తెరపైనా ఆ సన్నివేశాలు అందంగా ఉంటాయే తప్ప, అసభ్యంగా అనిపించవు. ట్రైలర్ విడుదలైన తర్వాత మాత్రం చాలా అభిప్రాయాలు వినిపించాయి (నవ్వుతూ). ఇలా ఎలా చేయగలిగావ్ అంటూ ఇంట్లోవాళ్లు కొంచెం అసంతృప్తిగానే మాట్లాడారు. కానీ ఆ తర్వాత వాళ్లే ఈ రంగం గురించి అర్థం చేసుకుని ప్రోత్సహించారు. స్నేహితులు, బంధువులు ఆ విషయంలో నాకు అండగా నిలిచారు. కథానాయకుడు సంతోశ్ శోభన్‌కు సినిమా అంటే ఎంతో తపన. అది నాకూ ఎంతో ప్రోత్సాహకరంగా అనిపించింది".

"అందాల పోటీలకు సన్నద్ధమయ్యే సమయంలోనే మేకప్‌కీ, కెమెరాలకు అలవాటు పడిపోతాం. ఆ వెంటనే సినిమా రంగంవైపు ఆకర్షితులవుతాం. అయితే అందాల పోటీల్లో పాల్గొన్నవాళ్లంతా సినిమా రంగానికే రారు. బయట రకరకాల వృత్తుల్లో స్థిరపడినవాళ్లూ ఉన్నారు. మిస్ వరల్డ్ పోటీల నుంచి వచ్చాక నాకు సినిమాపై ఆసక్తి పెరిగింది. ఆ విషయం చెప్పినప్పుడు ఇంట్లోవాళ్లు భయపడ్డారు. తెలుగు కుటుంబాలే కాదు, మధ్య తరగతి కుటుంబాలన్నీ కూడా తమకు



తెలియని సినీ రంగంలోకి తమ అమ్మాయి వెళుతోందంటే భయపడతారు. నా విషయంలోనూ అదే జరిగింది. కానీ ఆ విషయంలో నేను చాలా పోరాటమే చేశా. కొన్నాళ్లు ఉద్యోగం చేసి, ఆర్థికంగా నిలదొక్కుకుని, ఆ తర్వాత కుటుంబ సభ్యులకు నమ్మకం కలిగించి పరిశ్రమలోకి వచ్చా. తెలుగమ్మాయిలు మరింత ధైర్యంగా చిత్ర పరిశ్రమలోకి రావాలి. తదుపరి చిత్రాల కోసం తెలుగులో కొత్త కథలు వింటున్నా. ఇటీవలే ఓ తమిళ సినిమాలో నటించేందుకు ఒప్పుకున్నా".

# 'భలే భలే...'

## తర్వాత ఆ స్థాయి నవ్వులు

"నేను ఇదివరకు చేసిన 'భలే భలే మగాడివోయ్' తర్వాత మళ్లీ నన్ను అంతగా నవ్వించిన సినిమా ఇది. కథ వింటున్నప్పుడే ఎంతగానో ఆస్వాదించా" అన్నారు లావణ్య త్రిపాఠి. ఆమె, మలయాళ నటుడు దేవ్‌మోహన్ జంటగా నటించిన చిత్రం 'సతీ లీలావతి'. తాతినేని సత్య దర్శకత్వం వహించారు. నాగమోహన్ నిర్మాత. ఈ చిత్రం మార్చి 6న రానుంది. విడుదల తేదీ ప్రకటన కోసం ఇటీవల హైదరాబాద్‌లో చిత్రబృందం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. లావణ్య మాట్లాడుతూ "ఈ సినిమా నాకు చిత్ర పరిశ్రమకు పునరాగమనంలా అనిపిస్తోంది. ఒకవైపు తల్లి బాధ్యతల్ని, మరోవైపు వృత్తి పరమైన బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నా. అంతా కొత్తగా ఉంది. ఈ సినిమా మొదలైనప్పుడు నేను గర్భవతిగా ఉన్నా. నా కెరీర్‌లో ఎక్కువ కష్టంగా, ఎక్కువ సులభంగా అనిపించిన సినిమా ఇదే. దేవ్ మోహన్, సప్తగిరి చాలా బాగా నటించారు. అందరి ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నా" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా ఇది. అయితే కమల్‌హాసన్ 'సతీ లీలావతి'తో మాత్రం నా సినిమాని పోల్చను" అన్నారు.



# మీ స్టాఫ్ అందరినీ హత్య చేస్తా: బాలీవుడ్ ప్రముఖులకు బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు



బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్, దర్శకుడు రోహిత్ శెట్టిలకు మరోసారి బెదిరింపులు రావడం కలకలం సృష్టిస్తోంది. తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్‌గా పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి వీరిద్దరికీ వాట్సప్‌లో వాయిస్ నోట్ పంపాడు. తన డిమాండ్‌లను అంగీకరించకపోతే మీ సిబ్బంది అందరినీ హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. ప్రస్తుతం ఈ విషయం బీటౌన్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ ఆడియో బాలీవుడ్‌లోని ప్రముఖులందరినీ ఉద్దేశించి పంపుతున్నట్లు చెప్పిన ఆ వ్యక్తి రణ్‌వీర్ సింగ్ పేరును ప్రత్యేకంగా పేర్కొన్నారు. "మీరు మునుపటిలా ఉండకపోతే ఏడు తరాలు గుర్తుపెట్టుకునేలా మేం వ్యవహరించాల్సి ఉంటుంది. మీరు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశారు. భద్రత కట్టుదిట్టం చేసుకున్నారు. ఇవన్నీ మేం గమనిస్తూనే ఉన్నాం. మీ మేనేజర్ దగ్గర నుంచి మీ వద్ద పనిచేసే వ్యక్తిగత సిబ్బంది వరకూ అందరి వివరాలు మాకు తెలుసు. వారు ఎప్పుడు మీ దగ్గరకు వస్తారు.. పని పూర్తిచేసుకొని ఇంటికెప్పుడు వెళ్తారు.. వారి కుటుంబాలతో ఎక్కడ నివసిస్తున్నారు..అన్నీ మాకు తెలుసు. మా టార్గెట్ వాళ్లే. వాళ్లకు ఏం జరగకముందే మీరు మారండి" అని ఆ ఆడియోలో ఉన్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది.ఇటీవల కూడా రణ్‌వీర్‌కు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. వాట్సప్ వాయిస్ నోట్ ద్వారా ఓ దుండగుడు ఆయన్ను బెదిరించి రూ.కోట్లు డిమాండ్ చేశాడు. దీంతో రణ్‌వీర్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆయన వ్యక్తిగత రక్షణ సిబ్బందిని కూడా పెంచారు.

## 25 వ వార్డు నందు అంగన్వాడి , శిశు సంక్షేమ , వార్డు ప్రజల ఆరోగ్య కార్యక్రమం అతిథిగా హాజరైన 25 వ వార్డు ఇంచార్జ్ దొడ్డా చందు.




**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 13.**
మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో 25 వ వార్డు నందు ది. 13.02.2026 శుక్రవారం నాడు 25 వ వార్డు అంగన్వాడి కేంద్రం నందు యు హెచ్ ఎస్ ఎన్ సి (అంగన్వాడి, శిశు సంక్షేమం, వార్డు ప్రజల ఆరోగ్యం ) మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 25 వ వార్డు ఇంచార్జ్ చందు, 24 వ వార్డ్ ఇంచార్జ్ కోమటి వీరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ విజయలక్ష్మి, శానిటేషన్ సెక్రటరీ సరోజ వార్డు నందు గల ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పశు వేముల గ్రామంలో అధికారుల జాయింట్ ఇన్స్పెక్షన్. మాచర్ల ఎమ్మార్వో బి . కిరణ్ కుమార్.







**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 13**
పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు గురజాల రెవిన్యూ డివిజన్ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మాచర్ల తాసిల్దార్ బి. కిరణ్ కుమార్ ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ సిబ్బందితో కలిసి పశు వేముల గ్రామంలో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బందితోపాటు , శిరిగిరిపాడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తో పాటు వారి సిబ్బంది , మాచర్ల మండల సర్వేయర్ మరియు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ సిబ్బంది తో, మరియు తదితరఅధికారులుసిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధుల గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి-డాక్టర్ భావన రెడ్డి





**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13:**
ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం డ్రైడే ఫ్రైడే సందర్భంగా కీటక జనిత వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సి. భావన రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.డాక్టర్ భావన నిఫా వైరస్ వ్యాప్తి గురించి,స్క్రబ్ టైపస్ వ్యాధి గురించి విద్యార్థి,విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగింది. సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. పి హెచ్ ఎన్ వెంకటసుబ్బమ్మ మాట్లాడుతూ రక్త వృద్ధి కోసం ఐరన్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని సూచించారు.సూపర్ వైజర్ జి.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 17 న జరగబోవు నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రకుమార్,ఉపాధ్యాయుల బృందం,పురుష ఆరోగ్య కార్యకర్త ఏ. వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎం లు నాగభూషణమ్మ, నాగమణి ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఇది మంచి ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యం - ప్రజలే ప్రాధాన్యం




- మాచర్ల అభివృద్ధి బాటలో మరో కీలక అడుగు
- 9వ వార్డు, వినాయకుని గుట్ట లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 13;**
పల్నాడుజిల్లా మాచర్ల పట్టణంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో.. 9వ వార్డు మరియు వినాయకుని గుట్ట లోని వార్డులో శుక్రవారం సీసీ రోడ్ల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కజ్జం సైదయ్య, యాగంటి మల్లిఖార్జునరావు, మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, జనసేన నాయకులు కొమర లాలాకృష్ణ, టిడిపి కౌన్సిలర్స్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలి:ఎంఈఓ




**కొమరోలు, ఫిబ్రవరి 13 (జనసముద్రం న్యూస్)**
మార్కాపురం జిల్లా కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వెట్టి చాకిరి నిర్మూలన గోడ పత్రికను ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వెట్టి చాకిరి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా వెట్టి చాకిరి చేస్తూ ఉన్నట్లయితే వారిని గుర్తించాలని తెలిపారు.
వెట్టి చాకిరిని ప్రోత్సహించిన వారికి మూడు నెలలు జైలు శిక్ష, రెండు వేల జరిమానా విధించబడుతుంది అని తెలిపారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన ఎంఈఓ

**కొమరోలు,ఫిబ్రవరి 13,(జనసముద్రం న్యూస్)**
మార్కాపురం జిల్లా కొమరోలు మండలంలోని నరసింహునిపల్లి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి బొర్రా వెంకటరత్నం ఆకస్మిక తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాబట్టారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భూమి ఉన్న రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోండి రైతు సంక్షేమ పథకాల కొరకు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి తప్పనిసరి డి. పాప కుమారి.

**జనసముద్రం న్యూస్ ,మాచర్ల టౌన్ రిపోర్టర్ ,ఫిబ్రవరి 13.**
మాచర్ల మండల పరిధిలోని వ్యవసాయ భూమి ఉన్న రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకొని , నమోదు ఐడి పొందండి. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలోని రైతుల కొరకు అందిస్తున్న ప్రయోజనాలను అందుకోవాలి అంటే రానున్న రోజుల్లో అన్ని ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి తప్పనిసరిగా ఉండాలి అని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కొరకు అందిస్తున్న పిఎం కిసాన్ పథకం, అన్నదాత సుఖీభవ మొదలగు సంక్షేమ పథకాలకు ఈ ఐడి తప్పనిసరి అని తెలిపారు. మండల పరిధిలోని రైతులు అందరూ మీ సమీప రైతు సేవా కేంద్రాలలో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయం , మండల వ్యవసాయ అధికారి డి. పాప కుమారి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## శ్రీకాళహస్తి స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ మార్గముకు శంకుస్థాపన... డిప్యూటీ సీఎం..!!

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**ఫిబ్రవరి 13 జనసముద్రం న్యూస్**





తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి: దేవాలయాలే మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని, గిరి ప్రదక్షణ చేసిన ప్రతి భక్తునికి కైలాసగిరి పుణ్యఫలం దక్కాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శ్రీకాళహస్తి స్వామి దేవస్థానంలో ఆలయ ఆవరణలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్లాల్, శ్రీకాళహస్తి, తిరుపతి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, ఆరని శ్రీనివాసులు, గిరి ప్రదక్షణ మార్గం శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం వర్చువల్ గా ప్రారంభించారు.
తిరుపతి జిల్లా నుంచి శ్రీకాళహస్తి ఆలయం ప్రాంగణం నుంచి ఆలయం ఈ వో బాపిరెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, బీజేపీ నాయకులు కోలా ఆనంద్, జిల్లా అటవీ శాఖ అధికారి సాయి ప్రసాద్, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్మన్ చెంచు నాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యుల తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ లు పాల్గొన్నారు.
ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ మాట్లాడుతు..... కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. 42 ఆలయాలను గుర్తించి మహా శివరాత్రి పర్వదినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నమన్నారు. మహా శివరాత్రి హిందూ ధర్మానికి, సనాతన ఆచారాలకు అనుగుణంగా జరుపుకుంటున్నమని, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గం ప్రారంభించడం ఆనందం కలిగించిందన్నారు.
హిందూ ధార్మిక సంస్థలు, సనాతన ధర్మ పరిరక్షణలో అందరికంటే ఒక అడుగు ముందుండే వ్యక్తి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభసూచకమని తెలిపారు. కైలాసగిరి ప్రదక్షణ చేసే భక్తుల కోసం మార్గాన్ని ఏర్పాటు చేసి రెండు విభాగాలుగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కూటమి ప్రభుత్వంలో దూప దీప నైవేధ్యం స్కీం కింద 5,821 ఆలయాలకు నెలకి రూ. 10 వేల చొప్పున పంపుతున్నామనాన్మని, 2027 పుష్కరాల సందర్భంగా పురాతన ఆలయాల పరిరక్షణకు చర్యలు 495 ఆలయాల పునర్నిర్మాణ కార్యక్రమానికి రూ. 608 కోట్లు వెచ్చించి పనులు చేపట్టామని ఏజెన్సీ ప్రాంతాల్లో, వెనుకబడిన ప్రాంతాల్లో శ్రీవాణి ఆలయాల పేరిట టీటీడీ ఆర్థిక సహకారంతో 5 వేల ఆలయాలకి రూ. 750 కోట్లు కేటాయించి చిన్న చిన్న ఆలయాలు నిర్మిస్తున్నాం అని తెలిపారు. ఇప్పటికి 697 ఆలయాలకు, 113.25 కోట్ల నిధులు మంజూరు చేస్తూ అనుమతులు ఇచ్చాం అని 1516 ఆలయాలకు పాలకవర్గాలు నియమించాల్సి ఉంటే 1,002 నియమించామని, మిగిలినవి కూడా నియామకాలు త్వరలో చేపడతామని గోదావరి పుష్కరాల పేరిట 31 ప్రధాన ఆలయాలను రూ. 37 కోట్లతో అభివృద్ధి చేస్తూ ఆంధ్రప్రదేశ్ ను ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.
శ్రీకాళహస్తి దేవస్థానం అభివృద్ధి, గిరి ప్రదక్షణ మార్గం నిర్మాణం మరియు ఆలయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గిరి ప్రదక్షణ మార్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గ అభివృద్ధికి సుమారు రూ.10 కోట్లు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. గిరి మార్గం రెండు వైపులా స్వచ్ఛత, హరితీకరణ కార్యక్రమాలు చేపట్టి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు. గిరి ప్రదక్షణ చేసిన ప్రతి భక్తుడికి కైలాసగిరి పుణ్యఫలం దక్కాలని ఆకాంక్షించారు. దేవాలయాలే మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొంటూ, గతంలో జరిగిన నిర్లక్ష్యాలను పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలక మండలి బాధ్యతాయుతంగా వ్యవహరించి ఆలయ ఆస్తులు, నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆలయంలో ధర్మ పరిరక్షణకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని అని తెలిపారు.
దేవదాయశాఖ మంత్రి అనంత రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అయ్యప్ప దేవాలయం, లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణం (రూ.3.70 కోట్లు), కోటకుండకొత్తపాలెం రోడ్డు (రూ.4 కోట్లు), వాడపల్లి, ఏడు వాగల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి గోదావరి కరకట్ట రోడ్డు (రూ.4 కోట్లు) వంటి పనులు మంజూరయ్యాయని తెలిపారు. ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ నిధులతో సుమారు 22 ప్రధాన దేవాలయాలకు రోడ్లు, వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. చిన్న ఆలయాలకు కూడా రవాణా సౌకర్యాల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. కొత్తగా ఎన్నికైన ట్రస్ట్ బోర్డు సభ్యులైన 17 మందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ,ఆలయఅభివృద్ధి,సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.
**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ....**
సుమారుగా 22 కిలోమీటర్లు కలిగిన ఈ గిరిప్రదక్షిణ మార్గం భక్తులందరికీ ఎంతో అనుకూలంగా రోడ్డు పనులను పూర్తి చేసి భక్తులందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. స్వామి అమ్మవార్లు ప్రతి కనుమ పండుగ, శివరాత్రి నాడు గిరిప్రదక్షిణ మార్గాన తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ప్రతి నెల పౌర్ణమి రోజు భక్తుల ఎక్కువ మంది ఈ రోడ్డు మార్గాన్ని ఉపయోగించుంటారు అని అన్నారు. గత శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు ఆ ఒక్క రోజునే సుమారు 35 వేల మంది భక్తులు ఈ గిరి ప్రదక్షిణ చేశారన్నారు. అదే విధంగా 22 కిలోమీటర్ల మొత్తానికి భక్తుల సౌకర్యార్థం రాత్రి సమయంలో ఇబ్బందులు కలగకుండా బోర్డు ద్వారా రోడ్డు మార్గానికి స్ట్రీట్ లైట్స్ , మరుగు దొడ్లు, త్రాగు నీటి సదుపాయం, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## బాలికల పాఠశాలలో 'విద్యార్థుల విజయ స్ఫూర్తి' జిల్లా ఎస్పి సదస్సు









- **రాయచోటి బాలికల పాఠశాలలో 'విద్యార్థుల విజయ స్ఫూర్తి' సదస్సు**
- **పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు పంపిణీ చేసిన ఎస్పీ**
- **టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి.. దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి: విద్యార్థులకు ఎస్పీ గారి అవగాహన.**

**జనసముద్రం న్యూస్ , మదనపల్లి, 13 ఫిబ్రవరి :**
సమాజంలో నిజమైన మార్పు విద్యార్థి దశ నుండే ప్రారంభం కావాలని, క్రమశిక్షణతో కూడిన విద్యే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పేర్కొన్నారు. రాయచోటి పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన "విద్యార్థుల విజయ స్ఫూర్తి" అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా, జీవితానికి ఉపయోగపడే జ్ఞానం కోసం చదవాలని సూచించారు. "రెడీ టూ చేంజ్" అనే నినాదాన్ని గుర్తు చేస్తూ.. కాలానికి అనుగుణంగా మనల్ని మనం మార్చుకోవాలని, ముఖ్యంగా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వంటి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.
**పట్టుదలతో ఏదైనా సాధ్యమే..**
యూపీఎస్సీ వంటి కఠినమైన పరీక్షల గురించి వివరిస్తూ.. లక్షల మంది పోటీ పడే చోట విజేతగా నిలవాలంటే కావాల్సింది కేవలం తెలివితేటలు మాత్రమే కాదని, అడాప్టేషన్, డిసిప్లిన్ మరియు డిటర్మినేషన్ అని స్పష్టం చేశారు. తన విద్యా ప్రయాణంలోని అనుభవాలను పంచుకుంటూ, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.
**విద్యార్థులకు ఎస్పీ ఇచ్చిన మూడు సూత్రాలు..**
1. లెర్నింగ్: ఎన్ని పుస్తకాలు చదివామన్నది కాదు, అందులో ఎంత జ్ఞానాన్ని గ్రహించామన్నదే ముఖ్యం.
2. డిటర్మినేషన్: ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యం వీడకూడదు.
3. డిసిప్లిన్: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల వినయం, క్రమశిక్షణ కలిగి ఉండటమే అసలైన ఆభరణం అన్నారు.

పదో తరగతి విద్యార్థులకు భరోసా..
వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ఎస్పీ వారికి స్వయంగా పరీక్ష కిట్లను అందజేశారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పదో తరగతి తర్వాత విద్యార్థులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ సెషన్ నిర్వహిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.
**రక్షణపై అవగాహన..**
యువతమాదకద్రవ్యాలకు,అసాంఘికకార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు మరియు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా మహిళల రక్షణ కోసం రూపొందించిన 'శక్తి' యాప్ పై ప్రతి విద్యార్థిని అవగాహన కలిగి ఉండాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రాయచోటి డిఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణమోహన్, పట్టణ సీఐ శ్రీ బి.వి. చలపతి, ట్రాఫిక్ సీఐ శ్రీ ఎస్. కుళాయప్ప, ఎస్ఐ లు విష్ణువర్ధన్, జహీర్, పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్. సైరాబాను, మోటివేషనల్ స్పీకర్ డి.జి. రామమూర్తి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా భద్రతా ఏర్పాట్లు



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.13.**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టబడినవి.

గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ , గుడివాడ ఎమ్మార్వో శ్రీ కిరణ్ , ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ నాగరాజు మరియు మున్సిపల్ మరియు ఎండోమెంట్ కార్యనిర్వహణ అధికారి కందులు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో స్టేషన్ పరిధిలోని అన్ని శివాలయాలను సందర్శించారు.

ఈ సందర్భంగా దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలు పరిరక్షించబడేలా, ట్రాఫిక్ నియంత్రణ, వంటి చర్యలు చేపట్టబడినవి.

భక్తులు మహాశివరాత్రి వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా పోలీసు శాఖ అన్ని విధాలుగా సహకరిస్తుందని అధికారులు తెలిపారు.

## బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం



**విజయవాడ రూరల్, ఫిబ్రవరి 13 జనసముద్రం ప్రతినిధి సురేష్**

విజయవాడ రూరల్ నున్న జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారు బాల బాలికలకు బాల్య వివాహాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

సీడీపీఓ శ్రీమతి భానుమతి మాట్లాడుతూ బాల వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈరోజు ఇక్కడ బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. నవంబర్ 26 నుండి మార్చి 8 వరకు అన్ని పాఠశాలు, కాలేజీలు, చర్చిలు, మసీదులు, దేవాలయాలలో బాల్య వివాహాలు గురించి అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.

జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీ యమ్ రాజేశ్వరరావు మాట్లాడుతు జిల్లాలో మిషన్ వాత్సల్య స్కీం నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అదేవిధంగా బాలల హక్కులు గురించి వివరించారు.

వై జాన్సన్ పోక్సో మరియు గర్భ లింగ నిర్ధారణ చట్టాలు గురించి వివరించారు.

హృదయ రాజు బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ రవి ప్రసాద్, సూపెర్వైసోర్ కవిత జ్ఞి ఉపాధ్యాయలు అన్నపూర్ణ, రాణి మరియు అంగనవాడి టీచర్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభం అయిన శ్రీ భద్రకాళి సమేత విరభద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు.






**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13**

రాయచోటి పట్టణంలోని శ్రీభద్రకాళి సమేత విరభద్ర స్వామివారివార్షికోత్సవాలుఘనంగా ప్రారంభమయ్యాయి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించినారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున యాగశాల ప్రవేశం, శ్రీ మహా గణపతి పూజ, ధీక్షా కంకణధారణ, ద్వాజరోహణ కార్యక్రమం.పాల్గొన్న, ఈవో రమణారెడ్డి, పాలకమండలి సభ్యులు, కన్నడ భక్తులు, రాయచోటి భక్తులు...

## శ్రీ ఆనంద ఆశ్రమంలో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవములు



**దొనకొండ ఫిబ్రవరి 13 జనసముద్రం :**

మండల కేంద్రంలో నీ విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో 15-2-2026-ఆదివారం మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ ఆనందాశ్రమంలొ వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీకాశి విశ్వేశ్వర స్వామి వారికి ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక అభిషేకాలు ఉ 9 గంటల నుండి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడును మ 12 గంటల నుండి అన్నదానం రాత్రి 8 గంటల నుండి మహా రుద్రాభిషేకాలు అనాభిషేకములు మహా మంగళహారతులు నిర్వహించబడునని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు అన్నప్రసాదం స్వీకరించవలసిందిగ బైరవనంద స్వామి తెలియజేశారు కళ్యాణంలో పాల్గొను దంపతులు ఆదివారం ఉదయం 8:30 కి ఆశ్రమానికి రావలెనని కళ్యాణంలో పీటల మీద కూర్చుండే వారు ఎవరైనా మా నెంబర్ కి 8465952306 ఫోన్చేయవలసిందిగా ఆశ్రమ ప్రధాన అర్చకులు మణి బాబు శర్మ తెలియజేశారుభక్తులు

## మానవతా ఆధ్వర్యంలో ఏపీ ఎన్జిజివో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ కు సన్మానం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13**

లక్కిరెడ్డిపల్లి మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో మానవతా సేవా సంస్థ సెంట్రల్ కమిటీ సభ్యులు, నూతనంగా ఎన్నికైన ఏపీ ఎన్జిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు, వై. ప్రసాద్ యాదవ్ ను మానవతా వ్యస్థాపకులు కేంద్ర కమిటీ ఛైర్మెన్, విశ్రాంత ప్రిన్సిపాల్ యన్. రామచంద్రారెడ్డి ,సెంట్రల్ డైరెక్టర్ యన్ సహదేవరెడ్డి, లక్కిరెడ్డిపల్లి మానవతా ఛైర్మెన్ ఏ ఎస్ బాలసుబ్రహ్మణ్యం, అధ్యక్షులు టి ఉమాపతిరెడ్డి, కో ఛైర్మెన్ యన్ శివశంకర్ రెడ్డి, డైరెక్టర్ వి వి రమణారావు కన్వీనర్ ఆర్ శివయ్య, రీజినల్ ఛైర్మెన్ ఈవి కృష్ణ చైతన్యరెడ్డి, కోశాధికారి పి రవి కుమార్, డి రామచంద్ర కలసి శుభాకాశీక్షలు తెలియ జేసి ఘనంగా సన్మానించారు.అనంతరం ఛైర్మెన్ యన్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఏ. విద్యా సాగర్, డి వి రమణలి నాయకత్వంలో పనిచేయడం అదృష్టమగా భావించి ఉద్యోగుల కు సేవలశీదిచలన్నారు.ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మరో సారి ఎన్ జి వో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా అవకాశం ఇచ్చిన ఏపీ ఎన్జిజి వో రాష్ట్ర అధ్యక్షులు విద్యా సాగర్ గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ గారికి, ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులుగారికి కడప అన్నమయ్య జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కరానికి నా వంతు కృషి చేస్థానన్నారు. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మానవతా సంస్థ కు సేవచేయడం అదృష్టం గా భావిస్తున్నానన్నారు. మానవతా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలియ జేశారు.

## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం



**జనసముద్రం న్యూస్ , ఫిబ్రవరి 13**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శుక్రవారం గన్నవరం వాస్తవ్యులు అట్లూరి కిరణ్ కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం ఏఈఓ నటరాజు రావు విరాళం బ్రాండును అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

## జల్ అర్పన్ దివాస్ ర్యాలీ

**- అందరికీ సురక్షిత నీటిని అందించాము: ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కె.సుజాత**

**- నీటిని జాగ్రత్తగా ఉపయోగించుకుంటూ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ: సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక**









**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

కేసరపల్లిగ్రామంలో,గ్రామపంచాయతీకార్యాలయంలో ,గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక ఆధ్వర్యంలో శుక్రవారం “జల్ అర్పన్ దివాస్“ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కె.సుజాత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.,కేసరపల్లి గ్రామంలో 2023 లోనే ప్రతి ఇంటికి నీటి కుళాయి ఏర్పాటుచేసిఅందరికీసురక్షితనీటినిఅందించామని, అందరూ కూడా నీటి విలువను,ప్రాధాన్యతను తెలుసుకోవాలని పేర్కొన్నారు.

**గ్రామ సర్పంచ్ మౌనిక మాట్లాడుతూ.,**

ఈ ప్రపంచంలో ప్రతి మనిషికి నీటి అవసరం ఉందని, మనిషి మనుగడకు పంచభూతాలు ఏ విధంగా దోహదపడతాయో, వాటిలో నీరు ముఖ్యపాత్ర వహిస్తుందని, కనుక మనమంతా నీటిని జాగ్రత్తగా ఉపయోగించుకుంటూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని వివరించారు. అనంతరం “జల సంరక్షణ - మన బాధ్యత“ అనే నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించి, స్థానిక వాటర్ ట్యాంక్ కు “జల రక్షాబంధన్“ కట్టి, అందరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.స్వర్ణలత, డిప్యూటీ ఎంపీడీవో టి.భారతి, గ్రామపంచాయతీ కార్యదర్శి సి హెచ్.ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆర్డబ్ల్యూఎస్ ల్యాబ్ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ రైతు బజారను తమ కబంధహస్తాలలో బంధించి అరాచకం సృష్టిస్తున్న జేపీటీ కూరగాయల మాఫియాలి




**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.13.**

కృష్ణాజిల్లాలో కూరగాయల బలవంతపు అమ్మకాలు చేయించడంలో జేపీటీ మాఫియాకు గట్టిగానే పేరుంది. అదే మాఫియా గుడివాడ రైతుబజార్లో చేసిన గొడవ ఇప్పుడు అమరావతికి చేరినట్టుగా ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో రైతుబజార్ల వ్యవస్థను గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశపెట్టారు. ఇప్పుడా రైతుబజార్లు మాఫియాలకు అడ్డాగా మారిపోయాయి. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పటమట, కేదారేశ్వరపేట, అలంకార్ రైతుబజార్, సింగినగర్, పాయకాపురం, కంకిపాడు, ఉయ్యూరు, గుడివాడ, చల్లపల్లి, కూచిపూడి, మచిలీపట్నం, పెడన, జగ్గయ్యపేట తదితర ప్రాంతాల్లో ఉన్న రైతుబజార్లకు విజయవాడ, గుంటూరు, హనుమాన్ జంక్షన్ తదితర ప్రాంతాల నుండి క్యారెట్, బీట్ రూట్, క్యాప్సికం, బీన్స్, దుంపలు, కీరా, టమాటా, పచ్చిమిర్చిలను హోల్ సేల్ గా కొనుగోలు చేసి తరలించడం జరుగుతుండేది. ఇప్పుడు పటమట కేంద్రంగా ఉన్న జేపీటీ కూరగాయల మాఫియా తన రాజ్యాన్ని విస్తరించుకోవడంలో కూడా భాగంగా గుడివాడ రైతుబజారుకు కూరగాయలను సరఫరా చేస్తోంది. దీన్ని స్థానిక వ్యాపారులు అడ్డుకోవడం, ఘర్షణ జరగడం పెద్ద రాజకీయ స్క్రిప్ట్ నడిచింది. అంతటి మాఫియా వ్యవహారంలో తాజాగా కీలక మలుపు చోటు చేసుకుంది.

ఇటీవల గుడివాడ రైతుబాజారులో టమాటా, క్యారెట్, బీట్రూట్, క్యాప్సికం లాంటి కూరగాయలు

విజయవాడ వ్యక్తి నుంచే కొనుగోలు చేయాలని అధికా రులు ఒత్తిడి చేయడం దళారుల వర్గాల మధ్య తన్నులాటకు దారితీసింది. వివాదం రాణాకు చేరడంతో సర్దిచెప్పారు.

విజయవాడ వ్యక్తితో కూరగాయల సరఫరాకు ఒప్పందం కుదిర్చినందుకు రూ.7లక్షలు మామూళ్లు తీసు కున్నారని సమాచారం. ఇక్కడే ఓ వైకాపా సానుభూతిపరుడు రూ. లక్షలు వడ్డీలకు తిప్పుతూ పెత్తనం చేస్తున్నాడు.

దీనిపై కృష్ణా జిల్లా మార్కెటింగ్ ఏడీ నిత్యానందంను వివరణ కోరగా.. దుకాణదారులు వారి ఇష్టం వచ్చిన చోట కొనుగోలు చేయవచ్చని, ఫలానా చోటే కొనమనిఅధికారులుఒత్తిడిచేస్తే చర్యలు తప్పవన్నారు.

## గో సమ్మేళనాన్ని రైతులందరూ విజయవంతం చేయాలి : ఏఎంసీ ఛైర్మన్.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఫిబ్రవరి 13 ద్వారకాతిరుమల .**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సహకారంతో , గోపాలపురం ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు ద్వారకాతిరుమల మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ద్వారకాతిరుమల మార్కెట్ యార్డ్ ఆవరణలో వచ్చేనెల మార్చి 20, 21, 22 తేదీల్లో రాష్ట్రస్థాయి గోవుల అందాల, పాల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.వ్యవసాయం మరియు పాడిపంట పెంచి పోషించి తద్వారా యాంత్రిక జీవన విధానంతో రోగాల బారిన పడుతున్న సమాజాన్ని కాపాడడానికి ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించడానికి, రైతులను ప్రోత్సహించాలని ఈ కార్యక్రమాన్ని పశు వర్ధక శాఖ, ప్రకృతి వ్యవసాయ శాఖ, పాడి రైతుల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ మూడు రోజులు జరిగే కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మీద రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నాం కాబట్టి ఇక్కడ ఉన్నటువంటి రైతులందరూ రాష్ట్రవ్యాప్తంగా గోవుల పాల పోటీ ,అందాల పోటీలు తిలకించి పకృతి వ్యవసాయం మీద అందరూ కూడా అవగాహన పెంచే విధంగా ఉంటాయి. కాబట్టి ఇక్కడ ఉండే రైతులందరూ కూడా ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని పశుసంపదను పెంచి వ్యవసాయాన్ని సేంద్రియ వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకునే వెళ్లే విధంగా మనందరి ఆరోగ్యం ,జీవన పరిమాణాలు పెంచుకొనే విధంగా ఈ కార్యక్రమం సాగాలని ప్రయత్నం చేస్తున్నాం కాబట్టి మీరందరూ సహకారం ఈ విషయంలో ఉండాలని నేను కోరుకుంటున్నానని అన్నారు.

రైతులందరూ సహకరించి గో సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అనంతరం చైర్మన్, అధికారులు నాయకులతో కలిసి పోటీలకు అనువైన స్థలాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, ఒంగోలు, పుంగనూరు గోజాతి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుఉప్పలపాటిచక్రపాణి, గుండుగోలనుకుంట సొసైటీ ఛైర్మన్ అద్దంకి శేఖర్, మాజీ సొసైటీ ఛైర్మన్ తుంపాటి సత్యనారాయణ, గోపాలపురం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, మండల పార్టీ నాయకులు నాదెళ్ల వేణు, చిలుకూరి సుబ్రహ్మణ్యం, నాదెళ్ల వెంకటేశ్వరరావు, పల్లి రాంబాబు, గువ్వల మావుళ్ళు, ఆచంట సత్యనారాయణ, గోరంట్ల చంద్రశేఖర్, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తలరాతను మార్చలేము కానీ తలకు హెల్మెట్ పెట్టి చావును తప్పించవచ్చు : ఎస్సై టి సుధీర్.






**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఫిబ్రవరి 13 ద్వారకాతిరుమల.**

ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఏలూరు డి.ఎస్.పి. డి శ్రావణ్ కుమార్ యొక్క ఆదేశాల మేరకు శుక్రవారం రహదారి ప్రమాదాలను నివారణే లక్ష్యంగా ద్వారకాతిరుమల ఎస్సై టి. సుధీర్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో భారీ స్పెషల్ డ్రైవ్ లక్ష్మీ నగర్ లో నిర్వహించారు. హెల్మెట్ ధరించని వారిపై జరిమానాల విధించకుండా వాహనదారులతో 30 హెల్మెట్లను కొనుగోలు చేయించారు. ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్ భారం కాదు మీ ప్రాణాలకి రక్షణ కవచమన్నారు. మీకోసం ఇంట్లో ఎదురుచూసే ప్రాణాలున్నాయి . హెల్మెట్ ధరించడం మర్చిపోకండి. తలరాతను మార్చలేము గాని తలకు హెల్మెట్ పెట్టి చావును తప్పించగలమన్నారు.

**హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రధాన ఉపయోగాలను గురించి వివరించిన ఎస్సై.**

ప్రాణాపాయం నుండి రక్షణ రోడ్డు ప్రమాదంలో సంభవించే మరణాల్లో 80 శాతం పైగా తలుగు తగిలిన గాయాల వల్లే జరుగుతున్నాయి. హెల్మెట్ ధరించడం వల్ల మెదడుకు గాయం అయ్యే ప్రమాదం 70 నుండి 80 శాతం వరకు తగ్గుతుంది.

కంటి రక్షణ హెల్మెట్ ముందే ఉండే గ్లాస్ ప్రయాణ సమయంలో గాలి ధూళి పురుగులు మరియు రేణువులు కంట్లో పడకుండా కాపాడుతుంది దీనివల్ల దృష్టి మళ్లించకుండా ప్రశాంతంగా వాహనాన్ని నడపవచ్చు.

వాతావరణం నుండి రక్షణ ఎండ తీవ్రతలు నుండి తలకు వేడెక్కకుండా వర్షంలో తల తడవకుండా చలికాలంలో చెవులకు గాలి తగలకుండా హెల్మెట్ రక్షణనిస్తుంది.

ఏకాగ్రత పెరుగుదల హెల్మెట్ పెట్టుకోవడం వల్ల బయటి అనవసర శబ్దాలు తగ్గి డ్రైవింగ్ పై దృష్టి కేంద్రీకరించడానికి వీలవుతుందన్నారు.

జరిమానాలను నుండే విముక్తి ట్రాఫిక్ నిబంధనలను పాడించడం వల్ల జరిమానాలను కట్టాల్సిన అవసరం ఉండదు. ఇది ఆర్థిక పొదుపుతో పాటు బాధ్యతాయుతమైన పౌరుడిగా గుర్తింపునిస్తుంది.

హెల్మెట్ కొనేటప్పుడు ఐ ఎస్ ఐ మార్క్ కలిగి ఉందో లేదో చూసుకోండి కేవలం పోలీసుల నుండి తప్పించుకోవడానికి కాకుండా మీ ప్రాణాలను కాపాడుకోవడానికి హెల్మెట్ ధరించండి. మీ తల మీ కుటుంబానికి ఆస్తి దానిని జాగ్రత్తగా చూసుకోండి ద్వారకాతిరుమల ఎస్సై టి .సుధీర్ అన్నారు.

# చిన వెంకన్న దేవాలయంలో నిబంధనల ప్రకారమే నెయ్యి వాడకం
## చైర్మన్ ఎస్ వి సుధాకర్ రావు స్పష్టం

మైలవరం, ఫిబ్రవరి 13:
(జనసముద్రం న్యూస్ ప్రతినిధి :(జి అశోక్):



ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిబంధనల ప్రకారమే నెయ్యి వాడకం చేసినట్లు ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి (చిన వెంకన్న)వారి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, పాలకమండలి చైర్మన్ ఎస్ వి సుధాకర్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం నాడు ఆయన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. "చిన వెంకన్ననూ వదలని కల్తీ నెయ్యి" అనే శీర్షికన సోషల్ మీడియాలోనూ, కొన్ని దినపత్రికలలో వచ్చిన వార్తపై ఆయన తీవ్రంగా స్పందించారు. ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి సరఫరా చేసిన నెయ్యి కూడా కల్తీ నెయ్యి అని సిట్ ఇచ్చిన నివేదిక ప్రకారం ఈ అంశంపై ఆయన మీడియాకు వివరణ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగానే దేవస్థానంలో నెయ్యి వినియోగం జరిగిందన్నారు. గతంలో దేవస్థానంలో ప్రభుత్వ ఆమోదం పొందిన కో-ఆపరేటివ్ డైరీలలో (విజయ, సంగం) మాత్రమే నెయ్యి వినియోగం కొటేషన్ పద్ధతిన జరిగిందన్నారు. 24-1-2022 న ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయపు మెమో ఆర్ సి నంబర్ డి2/14025 (34)/39/2022 ద్వారా టెండర్ పద్ధతిన డీలర్స్, రిటైల్ సప్లయర్స్, డైరీల ద్వారా తక్కువ టెండర్ దారునిచే నెయ్యి వినియోగం చేసుకొనమని ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీని ప్రకారం లోయస్ట్ కొటేషన్ దారునికి అవకాశం ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పద్ధతి అమలుపరచడం వలన లోయస్ట్ టెండర్ దారుడైన వినాయక ఏజెన్సీస్ (శ్రీ వైష్ణవి డైరీ)నుండి దేవాలయము నెయ్యి కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ ఉద్దేశంతో ఈ పద్ధతిని అమలు పరిచమన్నారో వారికే తెలియాలన్నారు. టెండర్ క్వాలిఫై అయిన వారు సప్లై చేసిన నెయ్యిని జాతీయ సంస్థ ఆయన ఎన్ ఏ బి టి సి ఎల్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లేబరేటరీస్) వారిచే ఆమోదం పొందిన అక్యురేట్ ల్యాబ్ విజయవాడ వారిచే నెయ్యి క్వాలిటీ చెక్ సర్టిఫికేషన్ స్వచ్ఛమైనదని ఆమోదం చేసిన తర్వాతే వినియోగించామన్నారు. ఆ సమయంలో ఎవరి వద్ద నుండి ఏ రకమైన అభియోగము రాలేదన్నారు. తర్వాత ట్రస్ట్ బోర్డు ఆమోదంతో ఎండోమెంట్స్ కమీషనర్ వద్ద నుండి ఉత్తర్వులు పొంది అతిపెద్ద కోపరేటివ్ డైరీ అయిన సంగం డైరీ నుండి గతంలో వలె ఈ టెండర్ పద్ధతిన కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయాలలో ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఒకటని గుర్తు చేశారు. దేవస్థానం మేనేజ్మెంట్ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఏపీ డాష్ బోర్డు నందు రాష్ట్రంలో ఉన్న ఏడు నోటిఫైడ్ దేవాలయాలలో ద్వారకాతిరుమల దేవస్థానం భక్తులకు సౌకర్యాల కల్పనలో ఒకసారి రెండో స్థానంలోనూ, ప్రస్తుతం ప్రథమ స్థానంలో గుర్తింపు పొందింది అన్నారు. భక్తులు మరియు దాతల సహకారంతో ఈ ధార్మిక సంస్థ నడుస్తుందన్నారు. రాష్ట్రంలో అన్నదానములో పరిమితి లేకుండా అన్న ప్రసాద వితరణ తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత ద్వారకాతిరుమల దేవస్థానం మొదటి స్థానంలో ఉందన్నారు. భక్తుడే భగవంతుడని సౌకర్యాల కల్పనలో భక్తుల మనోభావాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎటువంటి గోప్యత లేదన్నారు. భక్తుడైనా, దాత అయినా ఎప్పుడైనా, ఏ విషయంలోనైనా కార్యనిర్వహణాధికారి సమక్షంలో పరిశీలన చేసి తెలుసుకొనుటకు అవకాశం కల్పించామన్నారు. వాస్తవానికి గతంలో ఉన్న నిబంధనలను ఎందుకు మార్చాల్సి వచ్చిందో దాతలు, భక్తులు గమనించాలని ఆయన పేర్కొన్నారు.

అదే నిబంధనలను దేవాలయాలు అనుసరించాల్సి వచ్చిందన్నారు. నెయ్యిపై సర్టిఫికేషన్ చేసిన వారు ఎలా సర్టిఫై చేశారని ఆయన ప్రశ్నించారు. నెయ్యి వినియోగంపై ఏ దేవస్థానం తప్పిదం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా కొన్ని వార్తా ప్రకటనల వలన దేవస్థానాల యొక్క కీర్తి ప్రతిష్టలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు.

దైవ సంబంధిత విషయాలలో ఏదైనా ప్రకటనలు చేసే ముందు పూర్తి విషయాలను పరిశీలించి దేవస్థానాలకు సంబంధించిన అధికారులు గానీ పాలకమండలి చైర్మన్ ను గానీ వివరణతో కూడిన ప్రకటన చేస్తే బాగుంటుందన్నారు. భగవంతుడు అతీతుడని, ప్రస్తుతం అన్ని దేవాలయాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగానే దేవస్థానాలలో నెయ్యి వినియోగం జరిగిందని ఎస్వీ సుధాకర్ రావు మరో మారు స్పష్టం చేశారు.

# అపార ప్రజాస్పందన... ఆరోగ్య మహాయజ్ఞానికి శ్రీకారం మెగా కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించిన ముప్పిడి నాగేశ్వరరెడ్డి..!

రెడ్డిగూడెం,ఫిబ్రవరి 13:
జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)

రెడ్డిగూడెంలో కంటి వైద్య సేవల కోసం ప్రజల వెల్లువడ శిబిర ప్రాంగణం కిటకిటలాడింది

రెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం సేవా వాతావరణం నెలకొంది. ఉచిత కంటి వైద్య శిబిరానికి 500 మందికి పైగా ప్రజలు తరలి రావడంతో ప్రాంగణం జనసంద్రంగా మారింది. మహిళలు, వృద్ధులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందేందుకు నమోదు చేసుకున్నారు. ఈ మెగా శిబిరాన్ని ఎం ఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఘనంగా ప్రారంభించారు.

వేణుగోపాల్ రెడ్డి, బాబు, వెంకటేశ్వరరావు సుబ్బారెడ్డి, చందా, ప్రకాష్, లాజరు, అశోక్ రెడ్డి, రామిరెడ్డి, కరీముల్లా, శ్రీనివాసరెడ్డి, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ, ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో"విద్యా సేవలు, వైద్య సేవలు నిరంతరం కొనసాగుతాయి.



ప్రజల ఆరోగ్యం, పిల్లల భవిష్యత్తు మా ప్రాధాన్యత" అని స్పష్టం చేశారు.కంచి కామకోటి పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో, శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణుల సహకారంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రెడ్డిగూడెంప్రజలకుఅందుబాటులోకి తీసుకొచ్చామని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన కంటి వైద్యం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు.శిబిరంలో కంటి సంబంధిత




అన్ని రకాల పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఉచిత చికిత్సలు, శస్త్రచికిత్సల కోసంఎంపికచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల అపార స్పందన ఈ సేవా కార్యక్రమానికి బలాన్నిచ్చిందని, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించేందుకు కృషి చేస్తామని నాగేశ్వరరెడ్డి తెలిపారు.

రాజకీయ నాయకుడిగానే కాకుండా సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న నాయకత్వానికి ఈ శిబిరం మరో నిదర్శనంగా నిలిచింది.

# ఆడపిల్లల చదువు సమాజానికి ఎంతో అవసరం







**- విద్యార్థి దశలో కష్టపడితే భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు**
**- మానవత సంస్థ సేవలు అభినందనీయమం**
**- ఎస్పీ ధీరజ్ కునుబిల్లి..**

రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13

విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్క విద్యార్థిని ఇష్టపడి,కష్టపడి చదివినప్పుడే ఆశించిన లక్ష్యాలను సాధించి ఉన్నతమైన స్థాయికి చేరుకోగలరున్నారు అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్.రాయచోటి జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల నందు డీఎస్పీ కృష్ణ మోహన్,మానవత సంస్థ చైర్మన్,ప్రతిభా జూనియర్ కళాశాల అరమాటి శివగంగి రెడ్డి,ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, అధ్యక్షులు అంకం జయరెడ్డి,ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ వెంకట్రామి రెడ్డి,తులసి రెడ్డి,మాజీ అధ్యక్షులు గండ్లపెంట ఖాదర్ భాష,సంతోష్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు తో కలిసి విద్యార్థినులకు పలు అంశాల పై అవగాహన కల్పించారు.అదే విధంగా మానవత సంస్థ సౌజన్యంతో సుమారు రెండువందల మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేసి మంచి మార్కులు సాధించాలని వారు ఆకాక్షించారు.

మానవత సభ్యులు జిల్లా ఎస్పీ ధీరజ్ ఐపీఎస్ తో పాటు డీఎస్పీ కృష్ణ మోహన్,సి ఐ వేంకటా చలపతిలను సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

మానవత సంస్థ చైర్మన్ గంగిరెడ్డి నీ ఇతర సభ్యులను కూడా జిల్లా ఎస్పీ సన్మానించి వారు అందిస్తున్న సేవలను ప్రశంసించారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ**

ఆడబిడ్డల చదువు ఆ కుటుంబానికే కాకుండా సమాజానికి ఎంతో ఉపయోగకరం అన్నారు.మన తల్లిదండ్రులు ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ తమ బిడ్డలభవిష్యత్తుబాగుండాలని కోరుకునే తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే బాధ్యత మీదే అన్నారు.అదే విధానంగా సమాజం పట్ల గౌరవం,గురువులను ఆరాధించినప్పుడేమీగమ్యాలను చేరుకొంటారన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో సోసియిల్ మీడియా,సెల్ వాడకం అధికం అయ్యిందని వాటి వల్ల ఎన్నో అనర్థాలు దారి తీస్తుందని అటువంటి వాటి పట్ల విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు.

నిత్యం రక్షణ వ్యవస్థలో ఎంతో బిజీగా ఉండే ఎస్పీ పిల్లలను చదువులో ప్రోత్సహించడం తో పాటు సమాజంలో జరుగుతూ మంచిని,చెడును

విద్యార్థులకు అవగాహన కల్పించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ ఐపీఎస్ తమ పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు పాఠశాల యాజమాన్యం.అదే విధంగా మానవత సంస్థ ఆధ్వర్యంలో త్వరలో పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు కావాల్సిన మెటీరియల్ ను అందజేసిన వారికి కూడా మా విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు.....సంతోష్ కుమార్ ఈ సమావేశానికి విద్యార్థులకువాటర్ బాటిళ్లు,బిస్కెట్స్ అందించారు..

# రెడ్డిగూడెంలో కోళ్ల వ్యర్థాలతో చేపల పెంపకం

రెడ్డి గూడెం,ఫిబ్రవరి: 13
(జనసముద్రం న్యూస్ ప్రతినిధి :(జి అశోక్)



ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కోళ్ల వ్యర్థాలతో చేపలు పెంచుతున్నారు.

ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు సంబంధించినటువంటి అనుమతులు లేకుండా కోళ్ళ వ్యర్థాలతో చేపలు పెంచుతూ చెరువు నీటిని కాలుష్యం చేస్తున్న ఇరిగేషన్ శాఖ వారు కానీ, మత్స్యశాఖ వారు కానీ, ఆరోగ్య సిబ్బందిమరియుతదితరఅధికారులుపట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావు తీస్తుందని గ్రామంలో కొందరు రైతులు చెప్పుకుంటున్నారు.

చాపల పెంపకానికి కోళ్ల వ్యర్థాలను ఉపయోగిస్తూ ఇటు జనం ఆరోగ్యం, అటు పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం తీసుకొస్తున్నారు.

చెరువుల వద్ద కోళ్ల వ్యర్థాలు వేయడం వలన వైరస్ విస్తరించి పరిసరాల్లో ఉన్న వారు పలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఈ చెరువుల చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ బోర్లలోనీ నీరు ఒక రకమైన వాసన వస్తున్నాయని పొలాల్లోకి వచ్చినప్పుడు మా బోరు నీరు మేముతాగలేకపోతున్నామని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోళ్ల వార్థాలను చెరువులోని చేపలకు ఆహారంగా వేయడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ కోళ్ల వ్యర్థాలతో వ్యాపారం బాగా పుంజుకుంది .

కొన్నిచోట్ల 3, నాలుగు రోజులు పాటు నిల్వ ఉంచి ఆ వ్యర్థాలను తరలించే క్రమంలో వాయు కాలుష్యం వెదజల్లుతుంది. వ్యర్థాలు తరలించే వాహనాలు వెళ్లిన మార్గంలో కనీసం 10 నుండి 20 నిమిషాల వరకు భరించలేని వాసనకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గతంలో చికెన్ దుకాణ దారులు కోళ్ల వర్థాలను వృథాగా పడేసేవారు.

కానీ ఇప్పుడు కొంతమంది స్వార్థపరులు ఎక్కడెక్కడ నుంచోవచ్చి వాటిపై కన్ను వేసి ఈ వ్యర్థాలతో వ్యాపారం మొదలుపెట్టేశారు.

రెడ్డిగూడెం మండలంలో కొత్త రెడ్డిగూడెం, కుదప, రుద్రవరం, కునపరాజు పర్వ, నరుకులపాడు. చెరువుల్లో పెంచుతున్న చేపలకు అర్థాలు వేస్తూ అధిక లాభాలు పొందుతున్నట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు.

కావున ఇకనైనా అధికారులు కోళ్ల వ్యర్థాలు వాడే వారిపై నిఘ పెట్టి తగు చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణ పరిరక్షణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెరువుల్లో ప్రస్తుతం కోళ్ళ వ్యర్థాలతో పెంచిన చేపలను మార్కెట్లో విక్రయించకుండా సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మాచర్ల లో జరిగిన వెస్టీజ్ కంపెనీ మీటింగ్ గ్రాండ్ సక్సెస్
## వెస్టీజ్ కంపెనీ కన్నతల్లి లాంటిది : యం.ఎస్.ఆర్ సార్





జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
మాచర్ల టౌన్, ఫిబ్రవరి 13;

ప్రముఖ ఇంటర్నేషనల్ మార్కెటింగ్ బిజినెస్ కంపెనీ "వెస్టీజ్" మీటింగ్ పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో గల కోదండరామాలయం లోని కళ్యాణ మండపం నందు శుక్రవారం జరిగింది.

ఈ కంపెనీ లో చేరేందుకు మాచర్ల పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారు. దీంతో ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యింది.

ఈ సందర్భంగా సీనియర్ ఎంఎస్ఆర్ సార్ కంపెనీ గురించి చాలా చక్కగా అర్థమయ్యేలా వివరించి చెప్పటం జరిగింది. ఈ కంపెనీ మీటింగ్ మాచర్లలో జరగటం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా ఆయన వెస్టీజ్ కంపెనీ ఒక కన్నతల్లి లాంటిది అని అన్నారు. ఈ మీటింగ్ లో ఆర్మీ శివ సార్, నాగయ్య, అడిగొప్పల వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు (బొల్లాపల్లి మండలం) పలువురు మహిళామణులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణ




జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఫిబ్రవరి 13;

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు దాదాపు ఏడున్నరేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఫిబ్రవరి 13, 2026 శుక్రవారం రోజున ఈ పోలింగ్ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగింది.

**ఎన్నికల నేపథ్యం:**

రాష్ట్ర బార్ కౌన్సిల్లోని 23 స్థానాల కోసం ఈ ఎన్నికలు జరిగాయి. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా 109 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 35,000 మందికి పైగా న్యాయవాదులు ఓటర్లుగా తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణంలో మాచర్ల బార్ అసోషియేషన్ న్యాయవాదులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ప్రక్రియ లో భాగంగా జనసేన నేత వకీల్ సాబ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల అధ్యక్షులు, కార్యదర్శి, ఎన్నికల అధికారులు మరియు ఇతర న్యాయవాదుల సమక్షంలో ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగినట్లు . తెలియజేశారు.

# ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు దొనకొండలో విద్యుత్ సరఫరా నిలిపివేత

దొనకొండ ఫిబ్రవరి 13 జనసముద్రం :



మండల కేంద్రంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా 14 - 2 - 2026 శనివారం దొనకొండ పట్టణం ఎర్రబాలెం చిన్న గుడిపాడు పెద్ద గుడిపాడు గంగదేవిపల్లి దొండపాడు పెద్దన్నపాలెం నార్సింపల్లి బాధాపురం రామ్ రెడ్డి పల్లె పోలేపల్లి కందుల వారి పల్లి.

ఈ ఊర్లకు విద్యుత్ సరఫరాను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాణం మరమ్మత్తుల కారణంగా నిలిపివేస్తున్నట్టుగా దొనకొండ మండల విద్యుత్ శాఖ ఏఈ షేక్ నాగూర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన దొనకొండ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# మీ ఇంటి వద్దకే కే టమాటాలు పంపిణీ: ఎస్ఎండీ షఫీ నాయక్




లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం ఫిబ్రవరి13

లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ ద్వారా మీ ఇంటి ముంగిటకే ప్రజలకు టమాటాలు పది రూపాయలకే అందించడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మెన్ డాక్టర్ ఎస్ఎండి షఫి నాయక్ తెలిపారు. శుక్రవారం టమోటాల పంపిణీ కార్యక్రమం స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఆయన కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ శాఖ మొబైల్ రైతు మార్కెట్లను ఏర్పాటు చేసి దానిద్వారా ప్రజలకు వ్యవసాయ సంబంధిత కూరగాయలు, పండ్లు తదితర వస్తువులు సరసమైన ధరలకు సరఫరా చేసే విధానాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొలుసు మోహన్ యాదవ్





**విజయవాడ:ఫిబ్రవరి:13 జనసముద్రం ప్రతినిధి సురేష్**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించిన పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణా జిల్లాకు చెందిన కీలక నేత కొలుసు మోహన్ యాదవ్ ను నియమించారు. పార్టీలో మొదటి నుంచి విధేయతతో పనిచేస్తున్న నేతలకు తగిన గుర్తింపు ఉంటుందని ఈ నియామకం ద్వారా జగన్ మరోసారి నిరూపించారు.

ఈ నియామకం అనంతరం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జగన్ మోహన్ రెడ్డిని కొలుసు మోహన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించినందుకు జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ భేటీలో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శిగా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను ఏకం చేయాలని, ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కృష్ణా జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆదేశించారు.

సైనికుడిలా పనిచేస్తాను: కొలుసు మోహన్ యాదవ్

జగన్ అప్పగించిన ఈ బాధ్యతను ఒక సవాలుగా తీసుకుంటానని కొలుసు మోహన్ యాదవ్ పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి నిలిచిన కార్యకర్తలకు అండగా ఉంటానని, జగన్ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా పనిచేస్తానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి, ప్రజా క్షేత్రంలో వైఎస్సార్‌సీపీ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

ఈ నియామకం పట్ల కృష్ణా జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మోహన్ యాదవ్ నియామకంతో జిల్లాలో పార్టీకి మరింతఊపువస్తుందనినాయకులుఅభిప్రాయపడుతున్నారు.

# గంగమ్మ జాతరలో సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలి ఎస్పీ ధీరజ్

## అధికారులతో పరిశీలించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఎస్పీ,ధీరజ్ ఆర్డీఓ శ్రీనివాసులు





**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13**

అనంతపురం గంగమ్మజాతర ఫిబ్రవరి 17 జాగారం 18 నిండు తిరుమల 19 మైల తిరునాల జరుగు సందర్భంగా ముందస్తుగా మండలంలోని అధికారులతో జాతర ప్రాంగణంలో ఈరోజు

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుమిల్ల, రాయచోటి డి ఎస్ పి కృష్ణమోహన్ , ఆర్డీఓ శ్రీనివాసులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించినారు.ఎస్పీ ధీరజ్, డి ఎస్ పి కృష్ణమోహన్ ఆర్డీఓ శ్రీనివాసులు టిడిపి నేత మండి పల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లు అమ్మవారిని ఈ సందర్భంగా దర్శించుకున్నారు. వారికి తీర్థ ప్రసాదాలు పూజారులు రామచంద్ర ,రెడ్డిసేఖర్ అందించారు.

చైర్మెన్ వెంకటేశ్వర్లు ఈ ఓ శ్రీనివాసులు ఏ సి విశ్వనాథ్ వారిని సన్మానించారు.జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు రాయలసీమ తెలంగాణా, ఆంధ్రా, తమిళనాడు, కర్నాటక నుంచి భక్తులు తరలివస్తారని వారికి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. కోనేరు, క్యూలైన్ లను, డ్రైనేజీ పనులను వారు పరిశీలించారు. మానవతా స్వచ్ఛంద్ర సేవా సంస్థ , పత్రికా విలేకర్లు గతం లో మాదిరి వాటర్ ప్యాకెట్లు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు.

జాతర ప్రాంగణములో త్రాగునీరు ట్యాంకర్ల ద్వారా అందించాలని, శానిటేషన్ పనులు చేపట్టాలని, వైద్య సౌకర్యం కల్పించాలని, ప్రత్యేక ఆర్ టి సి బస్సు సౌకర్యము కల్పించి బస్సులు నడపాలని అన్నారు.

జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా పోలీసులు సిబ్బంది ఏర్పాటు చేస్తున్నట్లు డి ఎస్ పి కృష్ణమోహన్ పేర్కొన్నారు. ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు ను వారు పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏ ప్రదేశాలలో ఏర్పాటు చేస్తున్నారు అనీ వారు అడిగి తెలుసుకున్నారు.డ్రోన్,సి సి కెమెరాలతో పర్యవేక్షణ, విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలన్నారు.

జాతర 3 రోజులు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వి ఐ పి పాసులు ఈ ఏడాది రద్దు చేయడం జరిగిందని ఏ సి విశ్వనాథ్, ఈవో శ్రీనివాసులు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధన మేరకు ఉచిత దర్శనం, స్పెషల్ దర్శనం10, వి ఐ పి టికెట్ల 100, 300 టికెట్లు తీసుకొని భక్తులు అమ్మవారి దర్శనం చేసుకోవాలని తెలిపారు. లక్కిరెడ్డిపల్లి సి ఐ కృష్ణంరాజు నాయక్ జాతర ప్రాంగణంలో ఏర్పాట్ల గురించి, రోడ్డు రూట్ మ్యాప్ ను ట్రాఫిక్ ఏర్పాట్లు గురించి ఎస్పీ ధీరజ్ కునుమిల్లకు , డి ఎస్పీ కి, ఆర్ డి ఓ కు ఆయన వివరించారు..

జాతర ప్రాంగణంలో అవాంఛనీయ సంఘటనలు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయి అని అన్నారు.. జాతర ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసేవారు, చాందిని బండ్లు కట్టేవారు అనుమతులు తీసుకోవాలన్నారు. తాశిల్దర్ క్రాంతి కుమర్, ఈ ఓ శ్రీనివాసులు, డి ఎం మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో రెడ్డెయ్య , టిడిపి మండల అధ్యక్షుడు మదన్ మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్, ఎస్ ఐ లు శోభ, నరసింహ రెడ్డి,బి సి నాయకులు జయరాం,టిడిపి నాయకులు పాపయ్య, కావాలా ఆంజనేయులు, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, గురు స్వామి రమణ, మక్బుద్, వెంకటరమణ,

రామాపురం తెలుగుదేశం అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు నాయకులు దేవాలయ సిబ్బంది అన్నిశాఖలమండలఅధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

# గుండాల నీలకంఠేశ్వర స్వామి గుండాల కోన పుణ్యక్షేత్రం భక్తుల దర్శనం ప్రత్యేక షరతులు

## జిల్లా డి.ఎస్.పి వై శ్రీనివాసరావు



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 13**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా డి . ఎస్.పి,వై శ్రీనివాసరావు ఆదేశాలతో రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం పోలీస్ స్టేషన్ ఆవరణ ప్రాంగణంలోని ప్రత్యేక మీడియా సమావేశం ప్రత్యేక గుండాల కోన పుణ్యక్షేత్రం ఆలయ కమిటీ సభ్యులుకు గ్రామ పెద్దలుకు అన్నదాతలకు భక్తుల సౌకర్యాలకు సహకరిస్తున్న ప్రత్యేక బృందాలకు మండలం పోలీస్ అధికారి మహేష్ నాయుడు ద్వారా ప్రత్యేక సమాచారం అందించి ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో తిరుపతి జిల్లా డి ఎస్ పి వై శ్రీనివాసరావు మాట్లాడుతూ గత సంవత్సరం గుండాల కొనకు పాదయాత్రలో వెళుతున్న భక్తులపైన ఏనుగులు దాడి చేశాయని ప్రాణ నష్టం జరిగిందని గత రెండు మూడు రోజులుగా గుండాలకోన సమీపంలో ఉన్న గ్రామాలలో ఎలుగుబంట్లు సంచారం చేస్తున్నట్లు గుర్తించిన అధికార బృందం ప్రత్యేక సమావేశంలో మండల పోలీస్ అధికారి మహేష్ నాయుడు ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి సగిలి విజయరావు మండల తాసిల్దార్ యామిని రెడ్డి వై కోట ప్రభుత్వ వైద్యశాల నవీన్ కుమార్ చిట్వేల్ మండల పోలీస్ అధికారి వినోద కుమార్, పెనగలూరు ఎస్. ఐ రఘురాం, పుల్లంపేట ఎస్ ఐ వినోద్ ఫారెస్ట్ రేంజర్ దత్తాత్రేయ సమావేశంలో పాల్గొన్నారు రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా పత్రిక రంగానికి ప్రత్యేక ఆహ్వానం తెలిపి పత్రికా రంగానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మీడియా మిత్రుల సలహాలు చాలా ముఖ్య అవసరమని డి.ఎస్.పి శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలతో కోరారు ఫారెస్ట్ రేంజర్ దత్తాత్రేయకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసుకొని యాత్రికుల బందోబస్తుకు అటవీ జంతువుల ప్రమేయం లేకుండా అరికట్టాలని డీఎస్పీ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అటవీ శాఖ అధికారులకు తెలిపారు

గ్రామస్తులకు దేవాలయ కమిటీ మెంబర్లకు గ్రామ పెద్దలకు యువతకు సర్పంచ్ మల్లెల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భక్తుల రద్దీ గత సంవత్సరం కన్నా ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన డి.ఎస్.పి శ్రీనివాసరావు గ్రామస్తులు ఆలయ కమిటీ మెంబర్లు గ్రామ పెద్దలు యువత సహకరించాలని యువత 30 మంది వాలంటరీగా యువత బాధ్యత తీసుకోవాలని డి.ఎస్.పి శ్రీనివాసరావు ప్రత్యేకంగా కోరారు గుండాల కోన భక్తుల దర్శన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ హేమాద్రి కి ప్రత్యేకంగా తెలిపారు ఓబులవారిపల్లె మండలం పోలీస్ అధికారి మహేష్ నాయుడుకు వీలైనంత ఎక్కువ మందిని బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా సూచించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా చాకచక్యంగా వ్యవహరించాలని ప్రత్యేక సూచనల ద్వారా తెలిపారు అటవీ శాఖ బృందం వైద్య శాఖ బృందం రెవిన్యూ బృందం ఆరోగ్య శాఖ బృందం మండల అభివృద్ధి అధికార బృందం ప్రత్యేకంగా పర్యటించి

మారుమూల ప్రాంతాల్లో అటవీ ప్రాంతాలకు దగ్గరలో ఉంటున్న చెంచులు అరుంధతిలు అటవీ ప్రాంతాల్లో నుండి దైవదర్శనం కొరకు అటవీ ప్రాంతాలలోని కాలిబాటల ద్వారా దైవదర్శనంకు ప్రయత్నిస్తారని వారికి ప్రత్యేక అవగాహన కల్పించాలని అన్ని శాఖల బృందాలకు ప్రత్యేకంగా సూచించారు

వీలైనంత ఎక్కువ మందిని మీడియా మిత్రులను పత్రికా సమావేశానికి వచ్చే విధంగా ప్రయత్నించిన ఎస్సై మహేష్ నాయుడు కి అభినందనలు తెలిపిన డిఎస్పి ఓబులవారిపల్లె పోలీస్ బృందం గ్రామస్తుల సమావేశం కు గ్రామము నుండి గ్రామ పెద్దలను యువతను పుణ్యక్షేత్ర కమిటీని ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రత్యేక సమావేశం విజయవంతం చేసినందుకు ఓబులవారిపల్లె మండల పోలీస్ బృందాన్ని తిరుపతి జిల్లా డిఎస్పి శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు

# దుర్గి మండలం లోని భూ సమస్యలను పరిష్కరించాలి :

## పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,దుర్గి, ఫిబ్రవరి 13;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ తహశీల్దార్ వరకుమార్ ను కోరారు. శుక్రవారం దుర్గి లోని దుర్గి తహశీల్దార్ కార్యాలయం నందు దుర్గి తహశీల్దార్ ను కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... ఈ మండలంలో నివేశ స్థలాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కలిసి ఉంటున్నారాని దీనివల్ల ఆ కుటుంబ సభ్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఈ మండలంలో భూ సమస్యలు చాలా పెండింగ్లో ఉన్న ఉన్నాయని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, అర్హులైన ప్రతి పేదవానికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని,ప్రతి నెల మండలంలో జరిగే పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల నుండి అధికారులు హాజరయ్యేలా చూడాలని ఆయనను కోరారు. ఈ సమస్యలపై తహశీల్దార్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు.

ఈ కార్యక్రమంలోదళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఎవర్నెస్ ఆర్గనైజేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఏకత్వా విద్యార్థులు ఎంపిక




**వీరులపాడు, ఫిబ్రవరి 13 జనసముద్రం ప్రతినిధి సురేష్**

సబ్ జూనియర్ బాల బాలికల రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో గల ఏకత్వా పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి జిల్లా జట్టుకుకి ప్రాతినిత్యం వహిస్తున్నారని పాఠశాల వ్యాయామ విద్యా విభాగాదిపతి విజయ్ కుమార్ గోగులమూడి తెలిపారు. వీరు గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో ఫిబ్రవరి 14, 15 తేదీలలో జరగబోయే 9వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటాని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో క్రీడలు శారీరక, మానసిక శ్రేయస్సును కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి వ్యాయామం, క్రీడలు చాలా అవసరమని, క్రీడల ద్వారా క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం వల్ల జీవనశైలి వ్యాధులను ఎదుర్కోవడానికి, మానసిక స్థితిని, ఉత్పాదకతను పెంచడానికి సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ అమరనేని సింధూర, ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సంబశివన్ పాల్గొన్నారు

# నవోదయ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహణ




**చింతపల్లి, ఫిబ్రవరి 13 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు నవోదయ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కంబాలపల్లి చెన్నమ్మ లాలయ్య, ఉప సర్పంచ్ అనంతుల పవన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చిక్కొండ సాయిరాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ ఉన్నత పదవులను స్వీకరించి ప్రతీకాత్మకంగా విధులు నిర్వహించారు. హెడ్మాస్టర్‌గా పి. అంజలి, కలెక్టర్‌గా లాస్య, డిప్యూటీ కలెక్టర్‌గా మనుషా, ఎమ్మెల్యేగా షేక్ పర్వీన్, ఎంపీగా సిద్ధూ, ఎంఈఓగా మేఘన, డీఈఓగా గౌతమ్, డిప్యూటీ డీఈఓగా ఎస్. చందన బాధ్యతలు చేపట్టారు. విద్యార్థులు తమ పాత్రలను సమర్థంగా నిర్వహిస్తూ సభికులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అనంతుల జంగయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వలక్షణాలు,బాధ్యతాభావంపెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంశీకృష్ణ, పాండు, వెంకటేష్, సంధ్యారాణి, మాలతి, కావ్య, మమత, స్వప్న, శిరీష, శివాని, దివ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అక్రమాలపై చర్యలు చేపట్టండి.

**- అనధికార రోడ్డు నిర్మాణాలు చేసి ఇసుక లారీల కోసం పచ్చని అడవిని ధ్వశీసం చేశారు.**

**- తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పొదేం వీరయ్యకు పిర్యాదు.**



**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులోని అటవీశాఖ అధికారులు ఇసుక ర్యాంపుల కోసం పచ్చని చెట్లను తొలగించి అక్రమంగా రోడ్డును నిర్మిచారు. ఇసుక బినామీలతో కుమ్మక్కు అయి ఇష్టానుసారంగా భారీ చెట్లు నరికి రోడ్డు నిర్మించారు. ఆదివాసీల కన్నతల్లి లాంటి అటవిని అడ్డగోలుగా నరికితే అటవీ అధికారులు మిన్నకుండటం ఆశ్చర్యంగా ఉందని తెలంగాణ అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పొదేం వీరయ్యకు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పొదేం వీరయ్య గారిని ఉదయం పసరా లో కలిసి వినతిపత్రం అందజేసి సమస్య వివరిస్తూ... పాత రహదారి అంటూ కోర్టుని, చట్టాన్ని సైతం పక్కదారి పట్టించి అక్రమానికి అటవీ అధికారులు మార్గం ఏర్పాటు చేశారు. ఇది ఆమోదయోగ్యం కానీ చర్య అన్నారు. నరికిన వేలాది చెట్లు గురించి గౌరవ న్యాయస్థానానికి చెప్పకుండా పక్కదారి పట్టించారని ఆరోపించారు. అనధికార రోడ్డు నిర్మాణాలు, పర్యావరణ ఉల్లంఘనలు చేసి అక్రమ మార్గంలో ఇసుక లారీల ద్వారా తరలిస్తున్నారని వివరించారు. అక్రమశీగా అడవిని నాశనం చేసి రహదారి నిర్మాణం చేశారని, చిన్నరాయగూడెం, కోడి ముత్తయ్య గుంపు మరియు ఇసుక ర్యాంపు ల కోసం మణుగూరు అటవీ డివిజన్ పరిధిలో, దాదాపు 5.కి.మీ పొడవు మరియు 30 అడుగుల వెడల్పు గల రిజర్వ్ ఫారెస్ట్ భూమిని చట్టవిరుద్ధంగా తొలగించారని వివరించారు. ఈ విషయం పై పలుమార్లు అటవీ అధికారులను కలిసినా స్పందన లేదని అటవీ పరిరక్షణ లో భాగంగా తమరు చొరవ చూపి బాధ్యులైన అటవీ అధికారులపై, వందలాది టేకు మరియు స్థానిక చెట్లను నరికివేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ అంశం పై రేణుక అక్షర మహిళా మండలి ఆద్వర్యంలో న్యాయ పోరాటానికి దిగనున్నట్లు వివరించారు. ఇసుక రవాణాతో తీవ్రమైన పర్యావరణ విధ్వంసంతో పాటు ప్రజారోగ్య సమస్యలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. అక్రమంగా అడవిని ధ్వశీసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రేణుక అక్షర మహిళా మండలి ఫిర్యాదును స్వీకరించిన తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పోదేం వీరయ్య ఆరోపణలు పై సమగ్ర విచారణ చేపట్టి తప్పు చేసిన అధికారుల పైన కఠిన చర్యలు తీసుకుంటమని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండీ షబానా, కోరి శ్యామల, దేరంగుల సుజాత, రెడ్డీబోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, లక్కిం శెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram